


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 15 జూలై 2025 పేజీలు 10


### మౌలాలిలో రూ 70 లక్షలతో

# అభివృద్ధి పనులు ప్రారంభం

## మౌలాలి అభివృద్ధికి సంపూర్ణ సహకారం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ సమగ్రాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మౌలాలి డివిజన్ లోని వివిధ కాలనీలలో, మురికి వాడలలో ఏమైనా సమస్యలుంటే స్థానికులు తన దృష్టికి తీసుకుని వస్తే తప్పకుండా పరిష్కరి స్తానని తెలిపారు. సోమవారం ఆయన మౌలాలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ లలో నూతనంగా చేపట్టబోయే పలు అభి వృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హనుమాన్ నగర్ స్మశాన వాటిక వద్ద రూ35 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే వెంకటే శ్వరనగర్ ఎక్స్ టెన్షన్ లో రూ 34.5 లక్షల వ్యయంతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులకు ఆయన భూమి పూజ చేశారు. అనంతరం డాక్టర్ కృష్ణానగర్ ఆర్టీసీ కాలనీ లలో ఆయన పర్యటించారు.

మిగతా 2లో

# స్థానిక సమస్యలు పరిష్కరించాలి

- సమస్యలపై మేయర్‌కు వినతిపత్రం
- సమస్యలు పరిష్కరించాలని కోరిన వెంగళరావునగర్ నేతలు
- సానుకూలంగా స్పందించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై కాలనీ సంక్షేమ సంఘం నేతలు సోమవారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వారంతా కలిసి మేయర్‌ను కలిసి కాలనీ సమస్యలను వివరించారు. ముఖ్యంగా వెంగళరావునగర్ కాలనీలో ఆగిపోయిన కమ్యూనిటీ హాలు నిర్మాణం, సీసీ రోడ్లు, సివరేజీ లైన్ల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, ఎప్పటినుండో పెండింగ్‌లో ఉన్న వాటర్ ట్యాంక్ స్థలం విషయం తదితర అంశాలను వారు మేయర్‌కు విన్నవించు కున్నారు. సమస్యలను విన్న మేయర్ తప్పకుండా వాటన్నిటినీ త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కాలనీ నేతలు తెలి పారు. మేయర్‌ను కలిసిన వారిలో వెంగళరావునగర్ కాలనీ సంక్షేమ సమితి చీఫ్ అడ్వైజర్ దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, అధ్యక్షులు చిలకల వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి పూదోట శౌరిరాజు, జాయింట్ సెక్రటరీ డి.ధనుంజయరెడ్డి, సభ్యులు శ్రీనివాస్ (సోమ) తదితరులున్నారు. వీరితో పాటు స్టాండింగ్ కమిటీ సభ్యులు సీఎన్ రెడ్డి ఉన్నారు.

### అడ్డదిడ్డంగా

# అనుమతుల్లేని నిర్మాణాలు

- మనసురాబాద్, హయత్ నగర్ డివిజన్లలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ షెడ్ల నిర్మాణాలు
- అనుమతులు లేవని తెలిసినా మౌనం పాటిస్తున్న సంబంధిత అధికారులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం లోని మనసురాబాద్, హయత్ నగర్ డివిజన్లో అనుమతులు లేని అక్రమ షెడ్యూల్ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఈ విషయం అధికారులకు తెలిసినా అమ్యామ్యాలకు అలవాటు పడి మౌనంగా ఉంటున్నారని ఆరోపణలు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ షెడ్ల నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**ఆ రెండు డివిజన్లో జోరుగా షెడ్ల నిర్మాణాలు..**

మనసురాబాద్, హయత్ నగర్ డివిజన్లో జోరుగా అక్రమ, అనుమతులు లేని షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. స్థానిక ప్రజలు ఇదే విషయంపై నిర్మాణదారులను ప్రశ్నిస్తే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ దురుసుగా ప్రవర్తించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ముఖ్యంగా మనసురాబాద్ డివిజన్ పరిధిలోని రాక్ టౌన్ కాలనీ, హయత్ నగర్ డివిజన్ పరిధిలోని మునగనూరు వెళ్లే రహదారి పక్కన ఉన్న హెచ్పి గోడౌన్ పక్కన అక్రమ షెడ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇదే విషయమై సంబంధిత అధికారులకు స్థానికులు సమాచారం అందించగా, వారు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం గమనార్హం. దీంతో ఆ షెడ్లను ప్రమాదకరమైన వ్యాపారాలు కొనసాగిస్తే చుట్టుపక్కల ఉన్న నివాసాలకు ప్రమాదం తప్పదని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ, అనుమతులు లేని షెడ్ల నిర్మాణాలను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### అనుమతులు లేని

# రోడ్డు నిర్మాణాన్ని తొలగించాలి



దుండిగల్ మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు నివసించే ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతులు, నూతన రోడ్లు వేయమని ప్రజలు ఎన్నిసార్లు విన్నవించిన, ప్రజా సమస్యలను పరిష్కరించడానికి మనసు రాని మున్సిపల్, రెవెన్యూ అధికారులు బడా వెంచర్లకు మాత్రం ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా 40 ఫీట్ల రోడ్లు వేస్తున్నారని,

మిగతా 2లో

# మౌలాలిలో రూ 70 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి :** ఇక్కడ ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో కమ్యూనిటీ హాల్ (లేదా) బస్తీ దావాఖాన ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, సానుకూలంగా స్పందించి న ఎమ్మెల్యే, ఆ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మౌలాలి ఐజెడ్ఎం కాలనీ కాం ప్లెక్స్ దగ్గర అసుర్ ఖానాను ఆయన సందర్శించారు. ఇక్కడ షెడ్డు నిర్మించాలని షియా ముస్లిం కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూ లంగా స్పందించారు. ఈ కార్యక్రమాలలో జీహెచ్ఎంసీ మౌలాలి డివిజన్ ఏఈ మధు రిమ, బిఆర్ఎస్ నాయకులు భాగ్యానంద్, అమీనుద్దీన్, తోట నాగేష్,ఉస్మాన్, సత్తయ్య, ఉష శ్రీ, ఆదినారాయణ, జోగు శ్రీనివాస్, వంశీ ముదిరాజ్, హబీబుద్దీన్, సంతోష్ గుప్తా, గౌలీ కర్ శైలేందర్, గౌలీకర్ దినేష్, బుద్ధి నర్సింగ రావు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని రోడ్డు నిర్మాణాన్ని తొలగించాలి

### ఆకుల సతీష్


DUNDIGAL MUNICIPALITY – MEDCHAL-MALKAJGIRI DISTRICT

Office of the Municipal Commissioner, Dundigal Municipality, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District.

To,
The Tahsildar,
Dundigal-Gandimaisamma Mandal,
Medchal-Malkajgiri District,
HYDERABAD - 500 043.

Sir,

Sub: Dundigal Municipality – Town Planning Section – request you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 156, 166/3, 166/1, 147, 146, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District – Regarding.

With reference to the subject cited it is to inform you that this office has requesting you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 156, 166/3, 166/1, 147, 146, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District.

As such, you are request you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 156, 166/3, 166/1, 147, 146, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District or not so as to take a decision over the issuance of said Survey Numbers.

Yours faithfully,

COMMISSIONER
Dundigal Municipality

Copy Enclosure: Sketch map Drawing.

**మొదటి పేజీ తరువాయి :** మున్సిపల్ కమిషనర్, రోడ్డు కోసం సర్వే చేసి సహకరిస్తున్న ఎమ్మార్వో పై చర్యలు తీసుకో వాలని, ప్రభుత్వ భూములు నందు అనుమతులు లేని రోడ్డు నిర్మాణాన్ని తొలగించి, ప్రభుత్వ భూమిని కాపాడాలని సోమవారం ఆకుల సతీష్ ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో ఫ్రైవేట్ వెంచర్ కోసం దాదాపు కిలోమీటర్ 40 ఫీట్ల రోడ్ మాస్టర్ ప్లాన్ లో ఉందన్నారు. ప్రభుత్వ భూమి నందు ఫ్రైవేట్ వ్యక్తుల కోసం రోడ్డు వేస్తున్నప్పుడు కలెక్టర్ ఉత్తర్వులు లేకుండా రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న స్థానిక దుండిగల్ ఎంఆర్ఓ ఎందుకు చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్నారనేదే మిలియన్ డాలర్ల ప్రశ్న? అని అన్నారు. గతం ఫిబ్రవరి నెలలో సర్వేనెంబర్ 166 నందు రైతులు పశువుల కొట్టం వేసుకుంటే కూల్చివేసి నోటీసులు ఇచ్చిన ప్రస్తుత ఎమ్మార్వో ఇదే సర్వే నెంబర్లు ఫ్రైవేట్ వ్యక్తుల కోసం అనుమతులు లేకుండా రోడ్డు వేస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అంతేకాకుండా ఈరోజు కలెక్టర్కు ఫిర్యాదు చేసిన మున్సిపల్, రెవెన్యూ అధికారులు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు సందేహాలకు తావిస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రవేట్ వెంచర్ కోసం 40 ఫీట్ల రోడ్డు వెనుక సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితమైన నాయకుడు అండదండలు



ఉండడమే అధికారులు ఆగమేగాల మీద పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూములు కాపాడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా సంస్థలను ఏర్పాటు చేసి పరిరక్షిస్తుంటే ప్రైవేటు వెంచర్ల కోసం ప్రభుత్వ భూముల నుంచి అనుమతులు లేకుండా రోడ్లు ఎట్లా ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, చందు, శ్రీనివాస్ గౌడ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆపన్న హస్తంగా శ్రీ వేంకటేశ్వర కాలనీ వాసులు

- బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా
- కాలనీ అధ్యక్షుడు కృష్ణ చొరవతో ఆర్థిక సహాయం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆపదలో ఉన్న ఆపన్న హస్తంగా శ్రీ వేంకటేశ్వర కాలనీ వాసులు నిలిచారు. కుటుంబ పెద్ద అకాల మృత్యువుతో ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి కాలనీ వాసులు ఆపన్న హస్తం అందిస్తు ఆర్థిక సహాకారం చేశారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వేంకటేశ్వర కాలనీకి చెందిన కారు డ్రైవర్ పెద్దాపురం సతీష్ గుండెపోటుతో చనిపోయాడు. దీంతో బాధల్లో ఉన్న పేద కుటుంబానికి కాలనీ అధ్యక్షుడు పి. కృష్ణ చొరవతో తమ వంతు సహాయంగా కాలనీ వాసులు ఆర్థిక సహకారం అందించారు. కాలనీ అధ్యక్షుడు పి. కృష్ణ బాధిత కుటుంబాన్ని ఓదారుస్తు కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. బాధల్లో ఉన్న కుటుంబానికి కాలనీ వాసుల ద్వారా మొత్తం 53 వేల రూపాయలను సేకరించి ఇప్పించారు. కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుంఖంలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కాలనీ వాసులకు, అందుకు చొరవ చూపిన కాలనీ అధ్యక్షుడు పి. కృష్ణకు కాలనీల వాసులు, బాధిత కుటుంబ బంధుమిత్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా ఉంటు వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకోవడం కాలనీ వాసిగా, సగటు మానవునిగా కాలనీ అధ్యక్షునిగా తన వంతు కృషి చేశానని ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు పి. కృష్ణ తెలిపారు. బాధల్లో ఉన్న కుటుంబానికి తన వంతుగా 5500, ఒట్టికోటి రమేష్ 5వేలు, బొమ్మరాజు రవి 5 వేలు, బొమ్మరాజు శ్రీను 5 వేలు, బిల్డర్ వెంకటేష్ 5 వేలు, ఈ విధంగా కాలనీ వాసులు తమకు తోచిన విధంగా రెండు వేలు, వేయి, 5 వందల చొప్పున ఆర్థిక సహకారం అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారని ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు పి. కృష్ణ తెలిపారు.

# ఆత్మ రక్షణకు కరాటే శిక్షణ ఎంతో అవసరం

- వివిఎన్ కరాటే అకాడమీ విధ్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ
- నేటి సమాజంలో మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ప్రతి ఒక్కరికి అవసరం
- స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతుర్కయంజాల్ లోని వివిఎన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందిన విధ్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్, సర్టిఫికెట్ ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్, క్రియేటివ్ విజువలైజర్, క్వాలిటీ అనలిస్ట్, మల్టిమీడియా ప్రొఫెషనల్ సిహెచ్. శ్రీనివాస్ పాల్గొని కరాటే లో శిక్షణ పొందిన విధ్యార్థులకు బెల్ట్, సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం వివిఎన్ కరాటే అకాడమీ చైర్మన్ వి. నరేందర్ సంజయ్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం సంజయ్ కుమార్ మాట్లాడుతూ నరేందర్ ఆధ్వర్యంలో వివిఎన్ కరాటే అకాడమీ స్థాపించి గత 30 సంవత్సరాలుగా వేల మంది విధ్యార్థులకు కరాటేలో శిక్షణ ఇవ్వడంతో పాటు దేశ విదేశాల్లో నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్



ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొని అనేక అవార్డులను సాధించడం జరిగిందన్నారు. విద్యార్థి దశలోనే కరాటే లో శిక్షణ పొందిన వారు మానసికంగా, శారీరకంగా ధృఢంగా ఉంటారని తెలిపారు. ముఖ్యంగా ఆడపిల్లలు తమ ఆత్మ రక్షణ కోసం కరాటే శిక్షణ చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ వి. నరేందర్, సీనియర్ మాస్టర్స్ ఎం. నర్సింగ్, కె. గణేష్, కె. సంపత్‌కుమార్, కె. శరత్, బి. శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి తనికెళ్ల భరణి

### తనికెళ్ళ భరణికి ఘన సత్కారం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 14: మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి తనికెళ్ల భరణి అని వక్తలు కొనియాడారు. తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ, సంగమం ఫౌండేషన్ అధ్యక్షుడు సంజయ్ కిషోర్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరిగిన తనికెళ్ళ భరణి రంగస్థల స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా రెండవ రోజు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ శాసన ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, ప్రఖ్యాత సినీనటులు నాజర్ , బుల్లినేని కృష్ణయ్య, ఝాన్సీ , బుర్ర సాయి మాధవ్, వంశీరామ రాజు, ప్రవాస భారతీయులు అక్క వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ.. శివుడికి నందీశ్వర కంటే భరణి నమ్మిన బంటు అని అన్నారు. నటుడు నాజర్ మాట్లాడుతూ.. సినీ రంగంలోకి ప్రవేశించగానే నాటక రంగాన్ని మరిచిపోతున్న తరుణంలో తనికెళ్ళ భరణి సినిమా, నాటక రంగాన్ని సమానంగా ప్రేమిస్తున్నారని తెలిపారు. అనంతరం తనికెళ్ళ భరణిని ఘనంగా సత్కరించారు. సభకు ముందు తనికెళ్ల భరణి రచించిన నాటకం ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. సంగమం ఫౌండేషన్ అధ్యక్షుడు సంజయ్ కిషోర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# 100 రోజుల స్పెషల్ డ్రైవ్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ వార్డు నెంబర్ 10, 11లలో 100 రోజుల స్పెషల్ డ్రైవ్ లో భాగంగా అంటీ లార్వా దోమల నివారణ చర్యలు చేపట్టారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు, సీజనల్ వ్యాధుల కంట్రోల్ కోసం 100 రోజుల స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది పాత టైర్లు, కొబ్బరి కాయలు తదితర వాటిని పరిశీలించి దోమల వృద్ధిని నిరోధించేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా వార్డు నెంబర్ 3లో శిల్పా పార్క్ లో చేట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్వయం సహాయక బృందాలు, పౌరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బోనాల పండుగ చెక్కుల పంపిణీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబోనాల ఉత్సవాలకు సంబందించిన ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించే ప్రక్రియలో భాగంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని దేవాలయాలకు సంబందించిన చెక్కులను స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రావు, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, డివిజన్ బిజెవైఎం అధ్యక్షులు సురే స్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ‘ఆర్య’సోదరులకు అపురూప కానుక...

## మణికొండ భూపతిరావు ‘కర్తవ్య దర్పణము’!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : మహాత్మా నారాయణస్వామి హిందీభాషలో రచించిన ‘కర్తవ్య దర్పణ్’ను అనువాదం చేసారు మణికొండ భూపతిరావు .1938లో పరిచయమైన ఈ సాహిత్యాన్ని తెలుగులోకి తానే స్వయంగా తీసుకు వచ్చారు. 21.8.1988 నుండి 13.12.1988 వరకు అనువాదం సాగింది. తుది మెరుగులు తీసి 4.9.1990ను రాతప్రతిని పూర్తిచేసారు మణికొండ భూపతిరావు. 2020న భూపతి చంద్ర మెమోరియల్ ట్రస్టు(సిద్ధిపేట) ఈ పుస్తకాన్ని ప్రచురించి ఆర్యసమాజ సోదరులకు, తెలుగు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి భూపతిరావు స్వప్నసాకారం చేసారు!ఆర్యసమాజ నియమాలు, కర్తవ్యాలను ఈ పుస్తకంలో పొందుపరిచారు.సమస్త సత్య విద్యలకును,విద్యచే తెలుసుకునే సమస్త పదార్థాలకు ఆదిమూలము పరమేశ్వరుడని ఆర్యసమాజం తెలుపుతుంది.ఈశ్వరుడు సచ్చిదానంద స్వరూపుడు,నిరాకారుడు,సర్వశక్తివంతుడు,న్యాయకారి,దయాళువు,అజన్ముడు, అనంతుడని తెలుపుతుంది.రుగ్వేద మంత్రాలు వాటి అర్థాలు ఈ పు’స్తకంలో పలు సందర్భాలో వివరించారు.హోమమంత్రాలు, హోమ విశిష్టత ఆర్యసమాజ విశేషణాలు ఈ పుస్తకంలో మనకు కన్పిస్తాయి. ఆచరణ యోగ్యమైన ఆధ్యాత్మిక ప్రయాణానికి ఆర్యసమాజసోపానాలు ఈపుస్తకంలో వివరించడం జరిగింది.ఆర్యసమాజం స్థాపకులు దయానంద సరస్వతి సత్యార్థప్రకాశము మణికొండ భూపతిరావుపై తీవ్రప్రభావాన్ని చూపింది.ఆర్యసమాజంపట్ల ఆకర్షితులయ్యారు. స్వామిరామానందతీర్థ చే ప్రభావితులయ్యారు.స్వాతంత్ర్య ఉద్యమంలో మణికొండ చురుకుగా పాల్గొన్నారు.74సంవత్సరంలో హిందీప్రతికి ఈ అనువాదకుడు స్వయంగా అనువాదం చేయడం గొప్పసాహసం.ఆర్యసమాజ మూలసిద్ధాంతాలను మనో, వాక్కాయ, కర్మలతో త్రికరణ శుద్ధిగా ఆచరణలో చూపి మార్గదర్శకులైనారు.మణికొండ వారు తన తల్లిదండ్రులు కేశవమ్మ, పుండరీకరావుకు ఈ పుస్తకాన్ని అంకితమివ్వడం మరో విశేషంగా చెప్పవచ్చు!ఆర్యసమాజికుల కరదీపికగా మణికొండగా ఈ పుస్తకం నిలుస్తుంది!!

## ఏవీ జనార్ధనరావు ‘లోకావలోకనం’ సందేశాత్మక హాస్యరచన!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :ఏవీ జనార్ధనరావు ఉమ్మడి ఏపీ రాష్ట్ర పౌరసంబంధాల శాఖలో ఉద్యోగబాధ్యతలు నిర్వహించారు.ఆయన అను వాద రచయితే కాదు స్వీయ రచనలూ చేసారుఅనువాద రచయితగా తెలుగు విశ్వ విద్యాలయం నుండి ప్రతిభా పురస్కారాన్నికూడా వీరు అందుకున్నారు. .సాంస్కృతిక జర్నలిస్టుగా మూడు దశాబ్దాలపాటు విశేషసేవలు అందించారు కూడా .‘లోకావలోకనం’ హాస్యవచన ఖండికలు పుస్తకాన్ని వెలువరించారు.మనిషి నిత్యజీవితంలో ప్రదర్శించే ఆరాటం, ఆర్భాటం, ప్రలోభం,చాపల్యం వంటివి సృష్టించే వింత,విచిత్ర, వినోద సంఘటనలు,సన్నివేశాలు,అనుభవాలు,జ్ఞాపకాలను,సాంస్కృతిక జర్నలిజంలో ఎదురైనకళావిచిత్రాలకు అక్షర రూపమే ‘లోకాకావలోకనం’ హాస్యరచనలు,వ్యాసాలు!వ్యక్తుల ఆంతర్యాలను ఈ రచనల్లో రచయిత పట్టుకున్నారు.సందేశాత్మకంగా సాగాయి ఈ వ్యాసాలు.సమాజాన్ని సత్యమనే త్రాసులో తూచి సత్యదృక్కోణంలో హాస్యాన్ని మేళవించి పాఠకుల మనసును దోచేలా ఈ రచన చేసారు రచయిత.మానవ జీవితానికి కొత్తవెలుగునిచ్చే రచనగా ఈ పుస్తకం నిలుస్తుంది.సామెతలు,హాస్యం, మంచి భాషతో ఈ రచన మంచి విందుభోజనంలా ఉంటుంది.కేవలం రచనే కాదు సొంతంగా ఈ రచయిత వ్యక్తిత్వమూ గొప్పది. ఉన్నతమైన మానవీయత వీరి సొంతం .వీరిజీవితం,రచనలు సందేశం వేరు వేరుకాదనడంలే సందేహం లేదు. 55వ్యాసాలు ఉన్నాయి ఈపుస్తకంలో ప్రతి వ్యాసం 2 లేదా 3పేజీలు క్లుప్త సుందరంగా ఉంటుంది రచన. 154పేజీల్లో ఈ రచన విస్తరించుకుంది.స్వేచ్ఛ స్వాతంత్ర్యాలంటే, కాలినడకే కాదు బుద్ధి నడతా బాగుండాలి,కోటలో పాగా వేయడానికి మంచి మాటకారి అయితే చాలు,సమయపాలన లేకుంటే మందుకెలా వెళ్తావు,తెగేవరకు లాగకూడనిది ఆతిథ్యం, శృతిమించని ధనాశ పేరాశకాదు,ఇరుగుపొరుతుతో పోరు ...పోటీ వద్దు.. పురుగులుగా చూడొద్దు.–ఇలా వీరి వ్యాసాల శీర్షికలు సందేశాత్మకంగా ఉండటం విశేషం!ఏవీ జనార్ధనరావు హాస్యరచన,సందేశాత్మకంగా మన వెంటపడేలా ఉన్నాయి.గొప్ప వ్యక్తి, వ్యక్తిత్వం గల రచయిత గొప్ప గ్రంథం ఈ రచన!!

# పెన్షన్ దారుల ఆవేదన సభ విజయవంతం చేయాలి : వినయ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈ నెల 16వ తేదీన నేరేడ్ మెట్ ముడుగుళ్ళు సమీపం లోని ఎస్ ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరగ బోయే ‘పెన్షన్ దారుల ఆవేదన సభ’కు పద్మ శ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప కుడు మందక్రిష్ణ మాదిగ హాజరవుతున్నార ని, ఈ సభను విజయవంతం చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ కోరారు. సోమవారం ఏర్పాటు చేసి న సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ, గీత కార్మికులు వికలాంగులు పెన్షన్స్ కోసం దరఖాస్తు చేసుకొని 5 సంవత్సరాలైనా ఇప్పటి వరకు మంజూరు చేయలేదని వాపో యారు. అదే విధంగా వికలాంగుల పెన్షన్స్ రూ. 4000 నుండి రూ. 6900, వృద్ధులు, వి తంతు, ఇంటరీ మహిళల పెన్షన్స్ రూ. 2000 నుండి రూ. 4000 వరకు పెన్షన్లు పెంచుతా మని ఎన్నికల ముందు హామీ ఇచ్చి, అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్, 18 నెలలు గడుస్తు న్నా నేటి వరకు పెన్షన్స్ గురించి మాట్లాడక పోవడం శోచనీయమన్నారు. ఇకనైనా ప్రభు త్వం స్పందించి పెంచిన పెన్షన్స్ అమలుపై ప్రకటన చేయాలని వినయ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి జాతీయ నాయకుడు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి తిప్పారపు లక్ష్మ ణ్ మాదిగ, ఎంఎస్ పి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కేశపాగ రాంచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమా ర్ మాదిగ, జిల్లా వీ హెచ్ పిఎస్ ఇంచార్జి మొరిగారి నర్సింహ, తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ నాయకులు మనోహర్ మాదిగ, జిల్లా ఇన్ ఛార్జీలు, వీ హెచ్ పిఎస్ నాయకులు అరుణ్ మాదిగ, అంజి, రజిత, సలోమి, ఎస్ అంజయ్య, రాసామాలయాదగిరి, మోజెస్, కె. బి. జయహరి, వై.రాము, కేశవ్, చంద్రశేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలపై హర్షం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వందేళ్ల చరిత్ర గల ధర్మవంత్ హిందీ ఎడ్యూకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ట్రస్ట్ పరిరక్షణకు రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేయడం పట్ల ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఎస్. గైబువల్లి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. యాకుత్పురలో గల ధర్మ వంత్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ ట్రస్ట్ కు వందేళ్ల చరిత్ర ఉందన్నారు. కొంత మంది భవన సముదాయాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని ఎవరినీ అనుమ తించకుండా భయభ్రాంతులకు గురి చేశారన్నారు.దీంతో తాము రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా..ద్విసభ్య ధర్మాసనం సంస్థను తెరిపించి కార్య కలాపాలకు ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని నగర పోలీసు కమిషనర్కు ఆదేశాలు జారీ చేసిందని వివరించారు. విద్యా సంస్థల ఎంట్రెన్స్ గేట్ ఓపెన్ చెసి ఉపాధ్యాయులను, విద్యార్థులు, సిబ్బందికి ప్రవేశం కల్పించి సంస్థ సజావుగా పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం పోలీసులకు ఆదేశాలు జారీ చేసి ధర్మవంత్ హిందీ ఎడ్యుకేషనల్ ఇనిస్ట్యూట్స్ ను కాపాడిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో హిందీ ప్రచారసభ హైదరాబాద్ పరీక్షా సంచాలకులు, ధర్మవంత్ హిందీ ఎడ్యుకేషనల్ ఇనిస్ట్యూషన్స్ ట్రస్టీ మరియు కరస్పాండెంట్ ప్రొ?సురేష్పురీ, స్పెషల్ ఆఫీసర్ శృతికాంత భారతి, ఆఫీసు సెక్రటరీ కె. వెంకటేశ్వర్, రిజిస్టార్ వాగ్మాడె నామోవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి మహ్మద్ మహమూద్‌అలీని కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేసిన బి.ఆర్.ఎస్. నాంపల్లి నేత ఆనంద్‌కుమార్‌గౌడ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్‌ఃఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఈనెల 20వ తేదిన నాంపల్లిలోని ఏడుగుడుల శ్రీపోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలంటూ బి.ఆర్.ఎస్. నాంపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జీ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ సోమవారం మలక్‌పేట్ ఆజంపురాలోని మాజీ మంత్రి మహ్మద్ మహమూద్‌అలీని మర్యాద పూర్వకంగాకల్సి ఘనంగా సత్కరించి ఆయనకు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ అగర్వాల్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ కోసం ఆలయాలకు చెక్కుల పంపిణీ






హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగిన బోనాల పండుగను నిర్వహించుకునేందుకు కర్మాన్ఘట్, హనుమాన్ టెంపుల్ లో హయత్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ దేవాలయాలకు ప్రభుత్వం తరఫున అందించే నిధులకు సంబంధించిన చెక్కులను, రోడ్ డెవలప్ చైర్ పర్సన్ రామ్ రెడ్డి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సోమవారం ఆయా దేవాలయాల కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం రోడ్డు డెవలప్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ నిధుల ద్వారా స్థానిక దేవాలయాలకు పండుగ ఏర్పాట్ల కోసం అవసరమైన ఆర్థిక సాయం అందించడంతో పాటు, భక్తుల సౌకర్యం కోసం అవసరమైన ఏర్పాట్లు చేపట్టనున్నట్టు తెలిపారు.

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT At : HYDERABAD
O.S. No: 2810 OF 2025
Between:
1. SHAKUNTALA CHAMALA, wife of Late Shankariah Chamala, Aged about 80 years, Occ: Housewife R/o. Flat No. D-102, Aditya Hill Top Apartments, Road No.82, Jubilee Hills, Hyderabad-500096 2. RAJU CHAMALA S/o. Late Shankariah Chamala, aged about 62 years, occ: Business, Resident of Australia, Come down to Hyderabad i.e Plot No. 241/A, Road No.36, Jubilee Hills, Hyderabad-500033 3. SMT. JAYA CHALLA D/o. Late Shankariah Chamala, W/o. Sri Praveen Kumar Challa ,aged about 60 years, occ: Housewife, Resident of Australia, Come down to Hyderabad i.e Flat No. D-102, Aditya Hill Top Apartment, Road No.82, Jubilee Hills, Hyderabad-500096 4. SMT. LAXMI GUDUGUNTLA D/o. Late Shankariah Chamala, W/o. Sri Murali Guduguntla ,aged about 59 years, occ: Housewife Resident of Australia, Come down to Hyderabad i.e Flat No. D-602, Aditya Hill Top Apartment, Road No.82, Jubilee Hills, Hyderabad-500096 ...Plaintiffs
AND
1. Tahsildar /MRO Shaikpet Mandal, Hyderabad District
2 .All concerned ....Defendants
To,
All concerned
Please take notice that the Plaintiffs filed the above suit for declaration to declare the plaintiffs as Legal heirs of Late Shankariah Chamala died on 27.07.2019 The above suit stands posted to 11-08-2025 for your appearance before the Hon'ble Court. If any person or persons having interest or any objections for declaring the plaintiffs as Legal heirs, then they may appear in person/s or through their Counsel on 11-08-2025 at 10-30 a.m. before the Hon'ble Court and put forth their objections if any, failing which orders will be passed in their absence. Take notice accordingly
(BY ORDER OF THE HON'BLE COURT)
SRINIVAS CHAMALA, Advocates.
# 1-7-1002/7/1, Ramnagar
HYDERABAD - 500 020
Cell No. 9391022033 9440430070

IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA
OS.NO: 361 OF 2025
Between :
Sri. Harvu Srinivasan Ramesh ...PLAINTIFF
AND
The Tahsildar, Kapra & All concerned ...DEFENDANTS
Take Notice that the above suit is filed against you for Suit for Declaration of Legal Heir status of the plaintiff in respect of the Residential Flat bearing No. 502, in Fifth Floor, of "S.S. Heights", on plot bearing no. B-25, in Survey nos. 496 and 497, with Built up area of 1150 Sq. Feet including common areas and One Car parking area in stilt floor, along with undivided share of land 40.00 Sq. Yards equivalent to 33.44 Sq. Mtrs (out of 400.00 Sq. Yards equivalent to 334.44 Sq. Mtrs) situated at "Prashanth Nagar Housing Colony, Kapra, under GHMC, Kapra Circle and Mandal, Medchal-Malkajgiri District, T.S.
The Hon'ble Court ordered for this paper publication for the appearance of the defendant no. 2 i.e. all concerned.
To take notice that, if anyone interested/concerned or any claim in the above mentioned property, the matter is posted on dated 06-08-2025 for your appearance. You are here by informed to appear before Hon'ble Prl. Senior Civil Judge Court, at Kushaiguda at 10:30 AM on that day either in person or through your counsel. Failing which the matter would be decided in your absence and will be heard ex-parte.
(BY ORDER OF THE HON'BLE COURT)
R. VINOD KUMAR,
K. RAJINI GANESH, Advocates
Office: H. No: 1-4-80/195A, I Floor
SBO Colony, Hi-Tension Road,
Sanikpuri, Malkajgiri District-094.
Cell: 9290000929, 9948098480.

# బోనాల పండుగ కోసం ఆలయాలకు చెక్కుల పంపిణీ







హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగిన బోనాల పండుగను నిర్వహించుకునేందుకు కర్మాన్ఘట్, హనుమాన్ టెంపుల్ లో మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వివిధ దేవాలయాలకు ప్రభుత్వం తరపున అందించే నిధులకు సంబంధించిన చెక్కులను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి సోమవారం ఆయా దేవాలయాల కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ నిధుల ద్వారా స్థానిక దేవాలయాలకు పండుగ ఏర్పాట్ల కోసం అవసరమైన ఆర్థిక సాయం అందించడంతో పాటు, భక్తుల సౌకర్యం కోసం అవసరమైన ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు.

## పాతబస్తీ పోతరాజు సోమ విజయ్‌కుమార్‌కు వెండి వీరగోళలను అందజేసిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: పాతబస్తీ గౌలిపురాకు చెందిన ఒగ్గు కళాకారుడు సోమ విజయ్‌కుమార్ పోతరాజును సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో,ఉప్పుగూడ ఆశోక్‌నగర్‌లోని శ్రీసప్త మాత దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ వర్కల సత్యనారాయణ తరపున ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి చేతులమీదుగా పోతరాజు సోమ విజయ్‌కుమార్ వెండి వీరగోళలను అందుకున్నారు. అనంతరం వర్కల సత్యనారాయణ మాట్లాడుతూ సోమ విజయ్‌కుమార్ గత 32 సంవత్సరాలుగా బోనాల పండుగ సందర్భంగా ఎంతో భక్తిభావంతో అమ్మవారి దేవాలయం తరపున పోతరాజు వేషాధారణ వేసి,భక్తులను ఎంతో భక్తితన్మయత్వంలోకి తీసుకెళ్ళుతాడని,ప్రతి ఏటా జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే బోనాల ఉత్సవాల్లోకూడ పోతరాజు సోమ విజయ్‌కుమార్ పోతరాజు వేషాధారణ చేస్తాడన్నారు. అనంతరం పోతరాజు సోమ విజయ్‌కుమార్ మాట్లాడుతూ తాను గత 32 ఏళ్ళనుంచి పోతరాజు వేషాధారణ వేస్తున్నానని,తనకు గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబిక -శ్రీఎల్లమ్మ అమ్మవారి ఆశీర్వాదాలు ఉన్నాయని,అమ్మవారి ఆశీర్వాదంవల్లనే, తాను క్రమం తప్పకుండా బోనాల్లో పోతరాజుల వేషాధారణ వేస్తున్నట్లు ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ చేతులమీదుగా వెండి వీరగోళలు అందుకున్నందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని,అందరిమీద అమ్మవారి ఆశీస్సులు ఉంటాయన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి

### కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో స్విమ్మింగ్ పూల్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను సోమవారం కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ..ఈ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రజల ఇబ్బందులు గమనించి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకుని రావాలని కోరారు. తమ కాలనీలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న రోడ్డు సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్ కు, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఝాన్సీ, వెంక టరమణ, రేఖ, సుజాత, శిరీష, బీజేపీ మౌలా లి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, ప్రధాన కార్య దర్శి వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా 'వియాన్ మ్రిదా'నివాస ప్రాజెక్ట్



అమీర్ పేట,మేజర్ న్యూస్: వియాన్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ తమ సరికొత్త నివాస ప్రాజెక్ట్ "వియాన్ మ్రిదా"ను ప్రకటించింది.ఈ సందర్భంగా వియాన్ ప్రాపర్టీస్,ఇరా రియాలిటీ సంయుక్త ప్రాజెక్టును ఆవిష్కరించారు.సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ నిర్మాణ రంగంలోని తమ రెండు విశ్వసనీయ సంస్థలు ఇప్పుడు'ఇరా వియాన్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్'గా విలీనం అయ్యాయని వెల్లడించారు.కొల్లూరులో నయా ల్యాండ్‌మార్క్‌గా నిలవనున్న వియాన్ మ్రిదా రెరా ఆమోదం పొందిన ప్రాజెక్ట్ అన్నారు.ఇది దక్షిణ భారతదేశంలోనే మొదటి 'స్టెప్డ్ ఎలివేషన్' ప్రాజెక్ట్ కావటం విశేషమని పేర్కొన్నారు.2.62 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్ట్‌లో ఒకే ఒక అద్భుతమైన టవర్ ఉండనున్నారు.ఇందులో 2, 3 బీహెచ్‌కేలలో 356 ప్రీమియం అపార్ట్‌మెంట్లు ఉన్నాయని తెలియజేశారు. గ్రౌండ్, 32 అంతస్తుల ఈ భవనం, స్టెప్డ్ ఎలివేషన్ కారణంగా 270 డిగ్రీల దృశ్యాలను అందిస్తుందన్నారు.8 అడుగుల వెడల్పు గల బాల్కనీలు,10 అడుగుల కారిడార్లు పుష్కలంగా సూర్యరశ్మి, స్వచ్ఛమైన గాలిని ఇంట్లోకి వచ్చేలా చేస్తాయన్నారు.రెండు అంతస్తుల పార్కింగ్, 100 అడుగుల రోడ్డుకు సులభమైన యాక్సెస్ సౌకర్యాన్ని పెంచుతాయన్నారు. నాలుగు అంతస్తుల్లో 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన క్లబ్‌హౌస్ సౌకర్యాలు అన్ని వయసుల వారి అవసరాలను తీరుస్తాయన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్,నియో పోలిస్, అగ్రశ్రేణి విద్యాసంస్థలు,ఆసుపత్రులు, ప్రధాన రహదారులకు దగ్గరగా ఉన్న వ్యూహాత్మక ప్రాంతంలో ఈ ప్రాజెక్ట్ హైదరాబాద్‌లో నివాస జీవన ప్రమాణాలను కొత్తగా నిర్వచించనుందని ధీమా వ్యక్తం చేశారు.

# నివాస అనుమతితో వాణిజ్య కార్యకలాపాలు

### -లీలానగర్ వాసి సుభాష్ చంద్రా రెడ్డి ఆవేదన



అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్ పేట డివిజన్ పరిధిలోని లీలానగర్ లో ఓ వ్యక్తి నివాస అనుమతులు తీసుకొని వాణిజ్య కార్యకలాపాలు చేపడుతున్నారు. అక్కడకు రోజు వంద మంది నుంచి 150 మంది రాకపోకలు సాగిస్తున్నారు.దాని వల్ల శబ్ద కాలుష్యం ఏర్పడుతోంది. అంతే కాకుండా వాహనదాల రద్దీ పెరిగి స్థానికంగా ఇబ్బందిగా మారుతోంది.దీంతో 80 సంవత్సరాల వయసున్న తన తల్లిదండ్రులు ఆరోగ్యపరంగా,మానసికంగా ఇబ్బంది పడుతున్నారని లీలానగర్ లోని నివాసం ఉండే సుభాష్ చంద్రా రెడ్డి వాపోతున్నారు.ఈ విషయమై ఆయన విలేకరులతో సోమవారం తన గోడును వెల్లబోసుకున్నారు.తన ఇంటి ఎదురుగా ఉన్న నివాసంలో ఓ వ్యక్తి వాణిజ్య కార్యకలాపాలు గతంలో ప్రారంభించారన్నారు.దానికి సంబంధించి రెండు సంవత్సరాల క్రితం జిహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశానని గుర్తు చేశారు.సదరు వ్యక్తి తాను కేవలం నివాసమే నిర్మిస్తున్నానని అధికారులకు నమ్మబలికారన్నారు.అనంతరం ఎప్పటిలానే వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించడం కొనసాగించారన్నారు.ప్రస్తుతం నివాస అనుమతులతోనే కార్యకలాపాలు జరుపుతూ స్థానికంగా ఇబ్బందికర పరిస్థితులకు కారణమవుతున్నారని ఆరోపించారు.సదరు వ్యక్తికి పలుకుబడి ఉండడం వలన అధికారుల నుంచి ఎటువంటి చర్యలు లేవన్నారు.ముసలివారైన తన తల్లిదండ్రులకు జరగరానిది జరిగితే అందుకు ఎవరు బాధ్యత తీసుకుంటారని ప్రశ్నించారు.ఇప్పటికైనా సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, అనుమతులకు విరుద్ధంగా ఉన్న ఏర్పాట్లను నియంత్రించాలని డిమాండ్ చేశారు.లేదంటే తాను న్యాయ పోరాటానికి దిగుతానని ప్రకటించారు.

# విష్ణుపురికాలనీలో రూ 60 లక్షలతో నాలా పనులు ప్రారంభం

### వినాయక చవితి కన్నా ముందే పనులు పూర్తి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధి లోని విష్ణుపరి కాలనీలో రూ 60 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న నాలా పనులను సోమవారం కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ..గతంలో దాదాపు 1.5 కోట్ల రూపాయలతో చేపట్టిన నాలా పనులకు, అదనపు నిధులతో ఈ రోజు ప్రారంభించిన ఈ పనులు కూడా పూర్తి అయి తే, దాదాపు ఆర్ కే నగర్ సీటీ పీల్ నుండి సర్దార్ పటేల్ నగర్ వరకు పూర్తి స్థాయిలో నాలా పని పూర్త వుతుందని చెప్పారు. వినాయక చవితి పండుగ కన్నా ముందే ఈ పనులు పూర్తి చేయాలని చెయ్యాలని కార్పొరేటర్ శ్రవణ్, అధికారులను కోరారు. అదే విధంగా జీవన్ ఆర్ మేఘన వద్ద ప్యాచ్ వర్క్ పూర్తి చేయా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీఈ మహేష్, ఏఈ నవీన్, రమేష్, నాని, శ్రీనివాస్, వెంకటలక్ష్మీ, నందుయాదవ్, ఉజ్వల, నాని తదితరులు పాల్గొన్నారు.

# 'బహుజనగణమన'పుస్తకావిష్కరణ




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ట్యాంక్ బండ్ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద 'బహుజనగణమన'పుస్తకాన్ని ఆవిష్కరించారు. బీసీలు పాలితులు కాదు పాలకులు కావాలనే బహుజన చైతన్యంతో ఈపుస్తకం రాయబడింది.ప్రతిబీసీ హృదిలో బీసీ రాజ్యాధికార సంకల్పం కోసం ఈ దీర్ఘకావ్యం ప్రేరణగా నిలుస్తుంది.తెలంగాణ రాష్ట్ర తెలంగాణసాహిత్యఅకాడమీ పూర్వ ఛైర్మెన్ జూలూరి గౌరీశంకర్ ఈ కావ్యాన్ని రచించారు.విశ్వకర్మ ఫౌండేషన్ ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించింది.యువతకు ఈ కవిత్వం స్ఫూర్తినిస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు.అద్దూరి రవీంద్రాచారి,రఘువీర్,మహారాజ రవీంద్రాచారి.పీఎన్ చారి,సంకోజు రాఘవేందర్,జితేందర్, భాస్కరాచారి -విశ్వకర్మ ఫౌండేషన్ ప్రతినిధులు ఈపుస్తకావిష్కరణలో పాల్గొన్నారు.

# కల్లుపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొడతాం



## తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాలు సమన్వయ కమిటీ నేతలు

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ సంస్కృతిలో భాగం అయిన కల్లును నిషేధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తామంతా ఐక్యంగా తిప్పికొడతామని తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాలు సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ అన్నారు. ప్రభుత్వం తక్షణమే తమ చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. సోమవారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గౌడ సంఘాల నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. కల్లు గీత వృత్తిమీద లక్షలాదిమంది ఆధారపడి బతుకుతున్నారని అన్నారు. రాష్ట్రంలోని కల్లు దుకాణాల మీద ఎక్సైజ్ ఆఫీసర్లు దాడులు చేసి భయభ్రాంతులను చేస్తున్నారని ఆరోపించారు. గత వారం రోజుల నుంచి దాడులు నిర్వహిస్తూ మా జీవనోపాధిని దెబ్బ తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక దగ్గర జరిగిన సంఘటనను రాష్ట్రంలోని మొత్తం కల్లు దుకాణాలకు ఆపదించడం సరికాదని అన్నారు. కాబట్టి ప్రభుత్వం ఈ సంఘటన పట్ల నిజనిర్ధారణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కూకట్పల్లిలో జరిగిన కల్తీ కల్లు ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లిక్కర్ అమ్మకాలు పెంచేందుకు కల్లు గీత వృత్తి పట్ల దుష్ప్రచారం తగదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ నాయకులు అయిలు వెంకన్న గౌడ్, దుర్గయ్య గౌడ్, ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్, వంగ సదానందం గౌడ్, సోకూరి దుర్గా గౌడ్, బైరు శేఖర్, గోదా వెంకటేష్ గౌడ్, కొత్త నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వైప్లస్ కేటగిరి భద్రత కల్పించాలి

## తెలంగాణ మున్నూరు కాపు సంఘాల డిమాండ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఖమ్మం ,వరంగల్, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ప్రభుత్వం తక్షణమే వై ప్లస్ కేటగిరి భద్రత కల్పించాలని పలు మున్నూరు కాపు సంఘాలు డిమాండ్ చేసాయి.సోమవారం నాడు హైదరాబాద్ సోమాజిగూడ లోడ్ ప్రెస్ క్లబ్ అత్యవసర సమావేశం నిర్వహించిన అనంతరం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు .ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై ఎమ్మెల్సీ కవిత కు చెందిన జాగృతి సంస్థ ఆధ్వర్యంలో హత్యాయత్నం జరిగిందని గన్మెన్ ఉండడం వల్లనే రక్షించబడడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఒక మామూలు సామెత వాడినందుకు మసిపూసి మారేడు కాయ చేసి విధ్వంసం అరాచకం సృష్టించి బీసీలను బయోత్పాతం గురిచేయాలన్న కుట్రతోనే తీన్మార్ మల్లన్న పై దాడి చేయించిందని మున్నూరు కాపు సంఘాలు నేతలు ఆరోపించారు.ఆదివారం మల్లన్న,క్యూ న్యూస్ కార్యాలయంపై జరిగిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. అగ్రకుల ఆధిపత్య అహంకార వైఖరికి ఇది నిదర్శనమని ఇటువంటి అహంకారపూరితమైన దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. బీసీల గొంతులు వినిపించద్దని కేవలం వెలమ కుల ఆధిపత్యం ఉండాలని కుట్ర కుతంత్రాలతోటి తీన్మార్ మల్లన్న పై దాడులు చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. దాడి చేసిన వారిపై తక్షణమే కఠినమైన చర్యలు తీసుకోవాలని జాగృతి సంస్థ ముసుగులో అసాంఘిక శక్తులను పెంచి పోషిస్తున్నందున ఆ సంస్థను నిషేధించాలని వారు కోరారు. ఎమ్మెల్సీ కవిత తాము దౌర్జన్యాలు చేస్తామని గ్రామ గ్రామాలలో దాడులు చేస్తామని




హెచ్చరించిన నేపథ్యంలో ఆమెపై మండలి లో అనర్హత వేటు వేయాలని వారు కోరారు .గతంలో ధర్మపురి అరవింద్ పై దాడి చేయించిన కవిత ఇది రెండోసారి మున్నూరు కాపులపై దాడి చేయించడం అని ఇకముందు ఓటు తో సమాధానం చెప్తామన్నారు. బీసీల్లో చైతన్యవంతం వస్తుందని తమ ఓటు ద్వారా బీఆర్ఎస్ పార్టీకి కవితను సస్పెండ్ చేయకపోతే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో చామకూర రాజు ఉగ్గే శ్రీనివాస్ పటేల్ పర్వతం వెంకటేశ్వర్లు మణికొండ వెంకటేశ్వర్లు పెద్ది పెంటయ్య బాల శ్రీనివాస్ రేలారే గంగా కొండపల్లి రజిత ఎడ్ల రవి పి ఎల్ ఎన్ పటేల్ ఎర్రం సంజీవ్ ఆకుల సురేష్ కే ప్రకాష్ మాలి కరుణాకర్ వేల్పుల శ్రీనివాస్ చిందం మహేందర్ ఆకుల మల్లేశం బత్తుల రాములు బిలకంటి శ్రీనివాస్ మిద్వెల్లి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి ఎల్‌బినగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్‌ను కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్:మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లో సమస్యలను పరిష్కరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ లు కోరారు. సోమవారం వారు ఎల్ బి నగర్ జోనల్ కమీషనర్ హేమంత కేశవ్ పాటిల్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హెచ్ బీ కాలనీ ఫేజ్-1 ప్లే గ్రౌండ్, మీర్పేట్ లక్ష్మీనగర్, ఎన్టీఆర్ నగర్, చైతన్యనగర్ డబుల్ బెడ్ రూం కాలనీలకు ఓపెన్ జిమ్ మంజూరు చేయాలని, అలాగే అన్నపూర్ణ కాలనీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఎక్స్టెన్షన్ చేయాలని కోరారు.



డ్రైనేజీ సమస్యలపై...

ఎన్నో యేండ్ల నుండి చర్లపల్లి డివిజన్ పరిధిలోని చెందిన రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ, కృష్ణ నగర్, ఎం ఆర్ ఆర్ కాలనీ నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షకాలం నుండి నీరు బయటికి పోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనికి ఎన్ ఓసి రావడంతో జెడ్సీని కలిశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్.పార్టీ నాయకులు మహేష్ గౌడ్ ,రెడ్డి కాలనీ ప్రెసిడెంట్ భూమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, జీవన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వెలుమ రెడ్డి అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్జయిని అమ్మవారి కటాక్షంతోనే తెలంగాణ సస్యశ్యామలంగా ఉంది : డా. సత్యం శ్రీరంగం.



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలకు అద్దం పట్టేలా బోనాల పండుగ అని - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. బోనాల ఉత్సవాలు పురస్కరించుకుని సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుభిక్షంగా జీవించాలని కోరారు. బోనాల పండుగను నగర ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లాల్లని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విశాల్ సుధాం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అరుణ్ గౌడ్, బాల, ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ మంగళ్‌దీప్ ఆధ్వర్యంలో సిక్స్త్ సెన్స్ ప్యానెల్ కార్యక్రమం




హైదరాబాద్,మేజర్ న్యూస్: భారత దేశంలోని ప్రముఖ అగర్ బత్తి బ్రాండ్ అయిన ఐటీసీ మంగళ్‌దీప్, తన సిక్స్త్ సెన్స్ ప్యానెల్ కార్యక్రమం కింద ప్రత్యేక సువాసన శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన 30 మంది దృష్టి లోపం ఉన్న వ్యక్తులను హైదరాబాద్‌లో సత్కరించింది. ఈ కార్యక్రమం సిక్స్త్ సెన్స్ ప్యానెల్ సభ్యుల సంఖ్యను 180 మందికి విస్తరించడానికి కూడా దారితీసింది. ప్రస్తుతం వీరిలో ప్రముఖ విద్యా మరియు వృత్తిపరమైన నేపథ్యాల నుండి పాల్గొంటున్నారు.

2021లో ప్రారంభించబడిన సిక్స్త్ సెన్స్ ప్యానెల్ ను సువాసన అభివృద్ధి ప్రక్రియలో దృష్టి లోపం ఉన్న వ్యక్తులను భాగస్వామ్యం చేయడానికి ఒక ప్రత్యేకమైన కార్యక్రమంగా రూపొందించినట్టు ఐటిసి అగర్బత్తి %డ% మ్యాచెస్ విభాగం , డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తాయల్ తెలిపారు. చెన్నై, కోల్‌కతా, ముంబై, ఢిల్లీ మరియు హైదరాబాద్‌లలో 180 మందికి పైగా సభ్యులకు శిక్షణ ఇవ్వబడిందన్నారు.విస్తరించిన సిక్స్త్ సెన్స్ ప్యానెల్ ఈ ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుందని, జూన్‌లో రెండు శిక్షణా కార్యక్రమాల ద్వారా నిర్వహించబడిన ఈ కార్యక్రమం సువాసన మూల్యాంకన నైపుణ్యాలను పదును పెట్టడం , ఘ్రాణ ఉచ్చారణను మరింత మెరుగు పరచటంపై దృష్టి పెట్టిందన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న వారిలో చాలామంది ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నారని, ఉన్నత విద్యలో నిమగ్నమై ఉన్నారు లేదా సామాజిక రంగ సంస్థలతో సంబంధం కలిగి ఉన్నారని అన్నారు. “సిక్స్త్ సెన్స్ ప్యానెల్ 4 సంవత్సరాల క్రితం ప్రారంభమైంది. ఇప్పుడు మంగళ్ దీప్ వద్ద ఎంపిక చేసిన సువాసన సమర్పణలను మేము ఎలా అభివృద్ధి చేస్తాము మరియు మెరుగుపరుస్తాము అనే దానిలో అంతర్భాగంగా రూపాంతరం చెందిందన్నారు. సహజంగా అధికమైన ఘ్రాణ ఇంద్రియ జ్ఞానం ఉన్న వ్యక్తులతో కలిసి పనిచేయటం వల్ల సాంప్రదాయ పరీక్షా పద్ధతులకు మించి విలువైన దృక్పథాలు మాకు లభిస్తున్నాయని, రాబోయే రోజుల్లో దృష్టి లోపం ఉన్న సమాజంతో మరింత అర్థవంతమైన, ఆకర్షణీయమైన భాగస్వామ్యాన్ని చేసుకోవాలని మంగళ్‌దీప్ వద్ద మేము ఎదురుచూస్తున్నాము” అని అన్నారు.

# పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి : పీఏసీ చైర్మన్ గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆశ ఆసుపత్రి ని కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించార. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నివసించే ఎల్లమ్మబండ ప్రాంతంలో అన్ని రకాల వసతులతో , అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో ఆసుపత్రి ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. సరసమైన ధరలతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, జిల్లా గణేష్, శివరాజ్ గౌడ్, బోయాకిషన్, పోశెట్టిగౌడ్, మహేష్, గోపాల్, లింగం, ఆదర్శ్, వెంకటకృష్ణ పాల్గొన్నారు.

# నల్లా కనెక్షన్ రెగ్యులరైజ్ చేయాలి

## అధికారులకు కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ హౌసింగ్ సొసైటీ కమ్యూనిటీ హాల్ పార్క్ లో ఉన్న నల్లా కనెక్షన్ రెగ్యులరైజ్ చేయాలని కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన, జవహర్ నగర్ హౌసింగ్ సొసైటీ సభ్యులతో కలిసి, జలమండలి, విజిలెన్స్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం హర్షిత, మేనేజర్ తేజస్విని, జవహర్ నగర్ హౌసింగ్ సొసైటీ సభ్యులు నారాయణ, ముత్యం రెడ్డి, మల్లేష్ గౌడ్, జాన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కోడలి వెంకటేశ్వరరావుకు సంగీత కళాభారతి పురస్కారం ప్రదానం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 14: సనాతన ధర్మంలో గురువులను గౌరవించుకోవడం సంప్రదాయంగా వస్తుందని స్వర భారతీ సంస్థ అధ్యక్షుడు గాడేపల్లి శ్రీనివాస్ అన్నారు. స్వర భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం సంగీత రంగానికి ఎనలేని సేవ చేస్తున్న కోడలి వెంకటేశ్వరరావుకు సంగీత కళాభారతి బిరుదుతో సత్కరించారు. సభకు ముందు సంగీత విద్యార్థులు గురువుల వద్ద అభ్యసించిన సంగీతంతో గురుపరంపరకు సంబంధించిన శ్లోకాలు గీతాలు పాడి గురుభక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో స్వర భారతి గురువులు పద్మావతి, శారద , ప్రతిభ, రేవతి, ఇందిరా, కేశవదాసు , సుబ్రహ్మణ్యం , వీరస్వామి, హరికృష్ణ, ఓబేద్ పాల్గొన్న సభలో సంస్థ డైరెక్టర్ గాడిపెల్లి సంధ్య, సంస్థ మేనేజర్స్ ప్రసన్న, దివ్య కార్యక్రమ సమన్వయం చేశారు.

# బోరబండలో బోనాలకు ప్రత్యేకత ఉంది : బాబా ఫసియుద్దిన్

ఎర్రగడ్డ ...మేజర్ న్యూస్ : బోరబండలో ప్రతి ఏడాది లాగానే బోనాలు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక కార్పొరేటర్ బాబా ఫసయుద్దిన్ పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీన బోరబండలో జరగబోయే బోనాల పండుగ ను విజయవంతం చేసేందుకు డివిజన్ నాయకులతో, ఆలయాల ధర్మకర్తలు కార్యకర్తలతో సైట్ :1 లో ఉన్న తుర్రె బాజ్ ఖాన్ కమ్యూనిటీ హాలులో సమావేశం నిర్వహించారు. అనంతరం అధికారులతో కలిసి బోరబండ బస్టాప్ లో ఉన్న అమ్మవారి ఆలయ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరంలో బోరబండ లో జరిగే బోనాలకు ప్రత్యేకత ఉందని దానిని అలాగే కొనసాగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బోరబండ అంటేనే బోనాలు గుర్తొచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూసఫ్ గూడ సర్కిల్ 19 డిప్యూటి కమిషనర్, రజినీకాంత్, పి.డి. యు సి డి- వెంకట కిషన్, ఏఎంఒహెచ్-సాల్మన్, జిహెచ్ఎంసి, ఇంజినీరింగ్ డిఈ. భాను, ఏఈ. - భరత్, సీపీడీసీల్, ఏఈ.లు రాజు, రంజిత్, హార్టికల్చర్ మేనేజర్ -విక్రమ్ చంద్ర, స్ట్రీట్ లైట్



డి.ఈ. లక్ష్మి ప్రియా, అడ్మిన్ ఎస్ఐ -నాగుల్ మీరా, ట్రాఫిక్ ఎస్ఐ- రాంబాబు, వాటర్ వర్క్స్ మేనేజర్ - జయ ప్రకాష్, ఎంటోమోలోజి ఏఈ. సావిత్రి, ఎండోమెంట్ సుపర్ వైజర్ - సర్వేశ్, జిహెచ్ఎంసి ఎస్ ఎఫ్ ఎ లు టెంపుల్ కమిటి సభ్యులు,, తదితరులు పాల్గొన్నారు.

## కల్లు మీద పాలకులకు కంటగింపు ఎందుకు ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : లిక్కర్ కంపెనీల కోసమే కల్లుపై దుష్ప్రచారం జరుగుతుందని, పాలకులకు కల్లుపై కంటగింపు ఎందుకని గౌడ ఐక్య సాధన సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ నిలదీశారు. కల్లు వృత్తిమీద, గౌడ జాతి మీద వ్యూహాత్మకంగా దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర కన్వీనర్ అయిలీ వెంకన్న గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, ఇతర గౌడ నేతలతో కలిసి గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ మాట్లాడారు. 2014 కు పూర్వం నగరంలో కల్లు పై నిషేధం ఉండేదని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏళ్ల ఏలు బడిలో, ఎటువంటి ఆందోళనలు, కల్తీ కల్లు అనే ఘటనలు తాము ఎదుర్కోలేదని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక మాత్రమే కల్లు పై ఈ విష ప్రచారం ఆందోళన కరమైన రీతిలో జరుగుతుండడం బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ పాలనలో మాత్రమే కల్లు వృత్తి మెడ పై నిరంతరం కత్తి వేలాడుతూ ఉంటుందని గుర్తు చేశారు. కూకట్పల్లి ఘటనను బూచిగా చూపి కల్లును నిషేధించే విధంగా ప్రభుత్వం కుట్రలు కు తెర లేపుతుందేమోనని అనుమానం తమకు కలుగుతుందని అన్నారు. లక్షలాదిమంది జీవించే గీత వృత్తిని నాశనం చేయొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిజనిర్ధారణ కమిటీ వేసి దుర్ఘటనకు గల కారణాలను బహిర్గతం చేయాలని కోరారు. గౌడ కులస్తుల ఎన్నికల హామీలను నెరవేర్చకుండా , వృత్తిపై విష ప్రచారం చేయడం ప్రభుత్వానికి, మీడియాకు తగదని విమర్శించారు. గీత వృత్తిని ఆధునీకరించి మరణాలను ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కల్లు తాగి చనిపోయిన పదిమందికి సంతాపం తెలిపారు. ప్రభు త్వం వారికి పది లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచాలి




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచి, వెంటనే అమలు చేయాలని,స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలని,వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తీర్మానాన్ని రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్ ప్రవేశపెట్టినారు. చర్చల అనంతరం తీర్మానం ఏకగ్రీవంగా అమోదించడం జరిగింది. పెన్షన్ పెంపు, నామినేటెడ్ పదవుల్లో ప్రాతినిధ్యం కోసం అసెంబ్లీలోచట్టం చేయాలని జూలై 17 న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం,జూలై 23 న సెర్ప్ కమిషనర్ కార్యాలయం ముట్టడి నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు టి జ్యోతి, టీడీపీ రాష్ట్ర నాయకులు పి సాయిబాబా,సంస్థ రాష్ట్ర అధ్యక్షులు నల్గొండ శ్రీనివాస్, హిమోఫిలియా సొసైటీ అధ్యక్షులు రామారావు, శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య హాజరై ప్రసంగించారు.

## మల్కాజిగిరి డీసీగా 'జకియా సుల్తానా' బాధ్యతల స్వీకరణ




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ గా 'జకియా సుల్తానా' బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు మల్కాజిగిరి ఉప కమిషనర్ గా పని చేసిన గద్వాల.రాజు నుంచి సోమవారం ఆమె బాధ్యతలను స్వీకరించారు.కాగా, ఇక్కడ పని చేసిన డీసీ రాజును రాష్ట్ర ప్రభుత్వం ఉప్పల్ సర్కిల్ కి బదిలీ చేసింది. ఈ సందర్భంగా నూతన కమిషనర్ జకియా సుల్తానా మాట్లాడుతూ... మల్కాజిగిరి పట్టణ సమగ్రాభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు కూడా సకాలంలో పన్నులు చెల్లించి మల్కాజిగిరి అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు.

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత కలిగిన నాయకుడు ప్రతి క్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలు పరిష్కరించే నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డా. మల్లు రవి అని – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, టీపీసీసీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డా. మల్లు రవి జన్మదినం సందర్భంగా వారి నివాసంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని దీవెనలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సమ్మోహనం ఈ నాట్యం




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :నృత్య భారతి ఇన్స్టిట్యూట్ అఫ్ డాన్సెస్, సంగారెడ్డి, 'నృత్య ఆరంగం' పేరున జాతీయ స్థాయి కళాకారుల చే, సంగారెడ్డి కలెక్టరేట్, ఇ సి సి ఆడిటోరియం నందు శాస్త్రీయ నృత్యాల ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. కోల్కతా కు చెందిన భరతనాట్య కళాకారులు రాహుల్ సిన్హా శుబేచ్ఛ భట్టా చార్య మరియు మణిపూరి నృత్య రీతులను ప్రతీక కర్మాకర్ మొట్ట మొదటి సారిగా ప్రదర్శించారు. తెలంగాణా భాష సాంస్కృతిక శాఖ, వారి సహకారంతో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో సమ్మోహన ఆర్ట్స్ ఆకాడెమీ, త్రైలోక్య ఆర్ట్స్ అసోసియేషన్, మంత మ్యూజిక్ %d% డాన్స్ ఆకాడెమీ నృత్య విద్యార్థినులు కూడా ప్రదర్శనలు ఇచ్చారు. తార కాలేజి విద్యార్థులు, రాయల్ జూనియర్ కాలేజి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా తెలంగాణా సాహిత్య అకాడెమీ, కార్యదర్శి డా. నామోజు బాలాచారి గారు, గౌరవ అతిథిగా రాయల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ కృపానిధి గారి, సామాజిక కార్యకర్త డా. కూన వేణు గోపాల కృష్ణ , తార గవర్నమెంట్ కాలేజీ అధ్యాపకులు జగదీశ్వర్ , కూచిపూడి నృత్య కళాకారిణి ఇందిరా పరాశరం పాల్గొన్నారని, నృత్య భారతి ఇన్స్టిట్యూట్ అఫ్ డాన్సెస్ గౌరవ అధ్యక్షులు డా. తల్వార్ మల్లేశం ఓ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా సామూహిక గణపతి హోమం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : సంకట హర చతుర్థి పురస్కరించుకొని ప్రసిద్ధి చెందిన శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో సోమవారం సామూహిక గణపతి హోమము, ప్రదోష కాల అభిషేకము ఆలయ కార్యనిర్వహణాధికారి యస్. లావణ్య ఆధ్వర్యములో ఆలయ వేద పండితులు, అర్చకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమములో భక్తులు, ధర్మకర్త యం. రాజేశ్వరి , అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రేమను వెలిగిస్తున్న 'అను'దీపాలు కవిత్వం!




ముషీరాబాద్,మేజర్న్యూస్ : శివపురపు అనురాధ రచించిన కవిత్వం 'అనుదీపాలు'. 49కవితలతో 50పేజీలతో ఈ కవితాసంపుటి వెలువడింది. ప్రేమ,విరహంతో ఆశ,నిరాశలతో కూడిన అను దీపాలు ఇవి!నీ కఠిన మనసుకు అర్థం కానిది/కానీ గాజు బొమ్మనై/నిరీక్షిస్తున్నా../నీలో మాట మార్పుకై/ నా తుది శ్వాస వరకు(పేజీ1)....నీకు నీవు తెలుసా/ఓసి మ నసా(పేజీ20)..ఓ చల్లని చిరునవ్వు చాలదు పలకరింపుకి/ఆప్యాయంగా ఒక మాట చాలదు ఉల్లాసంగా ఉండటానికి(పేజీ30)..రావాలని ఉన్నా రాలేకున్నా/ఎందుకో తెలుసా/నేను రాలేనంతటి దూరాన్ని పెంచావు నీ నా మధ్య(పేజీ40)..ఆవేదనని మరచి/హాయిగా ఆహ్లాదంగా ఆస్వాదిస్తూ/బాల్యంలోకి జారిపోవాలని/గుజ్జన గూళ్ళుకట్టుకుని కేరింతలు కొడుతూ /ప్రపంచాన్ని మరచిపోవాలని(పేజీ50)..ఇలా కవిత్వాన్ని కుప్పపోసింది కవయిత్రి అనురాధ!!

# ప్రొస్టేటైటిస్‌తో జర భద్రం

**▶▶ పురుషుల జీవితంలో చికాకు పెట్టే వ్యాధి ▶▶ 30-50 మధ్య వారిలో 10-12% మందికి వచ్చే అవకాశం ▶▶ సరైన సమయంలో యూరాలజిస్టు వద్దకు వెళ్లడం ముఖ్యం**

**▶▶ ఏఐఎన్‌యూ సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ దీపక్ రాగూరి సూచన**




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: మగవారిని చాలా ఎక్కువగా వేధించే సమస్యల్లో ప్రోస్టేట్ సమస్యలు ముందుంటాయి. 30 నుంచి 90 ఏళ్ల వరకు ఉండే చాలామంది యూరాలజిస్టుల వద్దకు ఈ సమస్యతో వస్తుంటారు. ఎక్కువమందికి ప్రోస్టేట్ క్యాన్సర్, ప్రోస్టేట్ పెరగడం లాంటివి తెలుసు గానీ.. చాలామందికి తెలియని మరో ముఖ్య సమస్య.. ప్రోస్టేటైటిస్. దీనిగురించి ఎవరికీ అవగాహన లేకపోవడంతో సమస్య తీవ్రమవుతోంది. ఇందుకు సంబంధించిన సమగ్ర వివరాలు, వ్యాధి లక్షణాలు, దాని చికిత్స తదితర అంశాలను ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ)కు చెందిన సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ దీపక్ రాగూరి తెలిపారు. ప్రోస్టేటైటిస్ సమస్య 30-50 సంవత్సరాల మధ్య వయసున్న పురుషుల్లో సుమారు 10-12% మందికి వస్తుంది. అయితే, భారతీయుల్లో ఈ సమస్య ఇంకా ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ల్యాబ్ పరీక్షలు, స్కాన్ల కంటే భౌతికంగా కనిపించే లక్షణాల ఆధారంగానే దీన్ని నిర్ధారిస్తాం. ప్రోస్టేటైటిస్‌కు పలు రకాల కారణాలు ఉంటాయి. చాలావరకు మూత్రనాళ ఇన్ఫెక్షన్ల కారణంగా వస్తుంది. ఇంకా అరక్షిత శృంగారం, మూత్రమార్గ సంకోచం, ప్రోస్టేట్ పెరగడం.. ఇలాంటి వాటివల్ల కూడా వస్తుంది. ఇంకా దేశంలో ఎక్కువగా ఉన్న టీబీ కూడా ప్రోస్టేటైటిస్‌కు ఒక కారణం కావచ్చు. లక్షణాలు:..ప్రోస్టేటైటిస్ ఉన్న వారికి తరచు మూత్రవిసర్జన సమయంలో మంట,నొప్పి పుడ తాయి. తరచు మూత్రానికి వెళ్లాల్సి వస్తుంది. వృషణాల్లో అసౌకర్యంగా అనిపిస్తుంది. అంగస్తంభన తర్వాత నొప్పి పుడుతుంది. కొందరికి అంగస్తంభన సరిగా ఉండదు, వీర్యంలో రక్తం పడుతుంది. ఇవి తీవ్రమైన సమస్యల్లా కాకుండా.. ఎక్కువకాలం ఉండి చికాకు పెడతాయి. దాంతో చాలామంది వెంటనే యూరాలజిస్ట్ వద్దకు వెళ్లరు. ప్రోస్టేటైటిస్ తీవ్రంగా ఉంటే మూత్రవిసర్జన సమయంలో నొప్పి ఎక్కువగా ఉండి, తీవ్రమైన జ్వరం వస్తుంది.

చికిత్స : ప్రోస్టేటైటిస్‌ను మందులతోనే నయం చేయొచ్చు. అయితే మందులు నెమ్మదిగా పనిచేస్తాయి, ఎక్కువకాలం.. అంటే 4-6 వారాల పాటు వాడాలి. లక్షణాలు మళ్లీ మళ్లీ వస్తుంటాయి కూడా. ప్రోస్టేటైటిస్ తీవ్రంగా ఉండి పుండులా అయితే తప్పనిసరిగా శస్త్రచికిత్స చేయాలి. దీర్ఘకాలం పాటు ప్రోస్టేటైటిస్ ఉంటే కొన్నేళ్ల పాటు లక్షణాలు కొనసాగుతూ చికిత్స కూడా కష్టమవుతుంది. సమయానికి సంప్రదించాలి ఈ లక్షణాలు ఏవైనా కనపడితే పురుషులు వెంటనే తప్పనిసరిగా అనుభవజ్ఞులైన యూరాలజిస్టులను సమయానికి సంప్రదించి, తగిన చికిత్స పొందాలి. చికిత్స ఆలస్యం చేస్తే వారి జీవన నాణ్యత దెబ్బతింటుంది. వ్యాధి గురించి తగిన సమాచారం తెలుసుకోవడం, నాణ్యమైన చికిత్స పొందడం ద్వారా పురుషులు ఈ సమస్య నుంచి తేలిగ్గా బయటపడగలరు.

## రసాయన శాస్త్రంలో తుమ్మూరి సుధీర్ రెడ్డికి పీహెచ్‌డి



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి తుమ్మూరి సుధీర్ రెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. హెటెరోసైక్లిక్, సుగంధ సమ్మేళనాల యొక్క సమర్థవంతమైన సంశ్లేషణ, స్పెక్ట్రల్, గణన, జీవ అధ్యయనాలు చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఎగోనాల్, హెూమియోగోనాల్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాల కోసం డాక్టర్ రెడ్డి నూతన, ఖర్చుతో కూడుకున్న సింథటిక్ పద్ధతులను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఇవి కోవిడ్-19 ప్రధాన ప్రోటీజ్, రొమ్ము క్యాన్సర్ ప్రోటీన్లు బిఆర్సిఎ 1,2 లతో బలమైన అనుబంధాలను చూపించాయ న్నారు. ఆయన సమగ్ర అధ్యయనంలో గణన విశ్లేషణలు అంచనాలు, ఫార్మకోకైనెటిక్ ప్రొఫైలింగ్ ఉన్నట్టు తెలిపారు. ఇవి అధిక ఔషధ సారూప్యత, జీవ సామర్థ్యాన్ని వెల్లడిస్తాయన్నారు.2,3-డైహైడ్రోబెంజోఫ్యూరాన్-5-కార్బాక్సమైడ్ స్కాఫోల్డ్ ను కలిగి ఉన్న సల్ఫోనిల్ పైపెరిడిన్ అనలాగ్ల సంశ్లేషణ ఉన్నాయని, ఇది ఎమ్సిఎఫ్ -7 రొమ్ము క్యాన్సర్ కణాలను నిరోధించడం ద్వారా గణనీయమైన క్యాన్సర్ వ్యతిరేక చర్యను ప్రదర్శించిందని తెలిపారు. మిమోసిఫోలియోల్ ఉత్పన్నాలు, కీటోప్రోఫెన్ వంటి అదనపు సమ్మేళనాలను కూడా సంశ్లేషణ చేసి చికిత్సా సామర్థ్యం కోసం మూల్యాంకనం చేశారన్నారు. డాక్టర్ రెడ్డి అధ్యయనం భవిష్యత్తులో ఔషధ అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుందని, ఎగోనాల్, డైహైడ్రోబెంజోఫ్యూరాన్ స్కాఫోల్డ్ కోవిడ్-19, రొమ్ము క్యాన్సర్ రెండింటినీ లక్ష్యంగా చేసుకుని ద్వంద్వ చర్య చికిత్సలకు ఆశాజనక మార్గాలుగా ఉద్భవించాయని పేర్కొన్నారు.డాక్టర్ సుధీర్ రెడ్డి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆరోగ్యంపై దృష్టి సారించిన క్రాంప్టన్ కొత్త ఆవిష్కరణ




మాదాపూర్ మేజర్ న్యూస్ : 'హెల్తీ ఛాయిసెస్ మేడ్ ఈజీ' అనే నినాదానికి అనుగుణంగా, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ తాజాగా 'అమియో ఫ్రెష్ న్యూట్రి బ్లెండర్'ను మార్కెట్లోకి విడుదల చేసింది. ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించాలనుకునే వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ నూతన బ్లెండర్ కొత్త తరం స్మార్ట్ కిచెన్ ఉత్పత్తిగా నిలుస్తోంది. ప్రస్తుతం జీవన శైలి వేగంగా మారుతున్న తరుణంలో, సమయాన్ని ఆదా చేస్తూ, పోషకాహారాన్ని అందించే పరిష్కారాలపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో రూపొందించిన అమియో బ్లెండర్, శక్తివంతమైన 400 వాట్ల మోటార్‌తో వేగంగా మరియు సమర్థవంతంగా పని చేస్తుంది. మాక్సి బ్లెండ్ టెక్నాలజీతో క్రీమీ స్మూతీలు, షేక్స్, డిప్స్ వంటి పదార్థాలను కొద్దిక్షణాల్లో సిద్ధం చేయగలదు. ఈ బ్లెండర్ సురక్షిత వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని పవర్ బటన్, ఇంటెలిజెంట్ లాకింగ్ మెకానిజంతో రూపొందించబడింది. బీపిఎ -రహిత జార్లతో, ఎస్ ఎస్ 304 స్టెయిన్లెస్ బ్లేడ్లతో తయారు చేయబడిన ఈ ఉపకరణం ఆరోగ్యకరమైన ఆహార తయారీలో మానదండిగా నిలుస్తోంది. అలాగే లీకేజీ లేని డిజైన్, యాడ్-ఆన్ సిప్పర్ క్యాప్, స్టోరేజీ లిడ్స్ వంటివి దీన్ని మరింత వినియోగదారులకు అనుకూలంగా మారుస్తున్నాయి.ఈ సందర్భంగా కంపెనీ పిఎల్ హెడ్ కేతన్ చౌదరి మాట్లాడుతూ, "నేటి వినియోగదారులకు ఆరోగ్యంతో పాటు సౌలభ్యం కూడా ముఖ్యం. అమియో న్యూట్రి బ్లెండర్ అలాంటి అవసరాల నిమిత్తం రూపొందించాం. ఇది డిజైన్, పనితీరు, వినియోగదారుల అనుభవాన్ని సమన్వయపరిచిన పరిష్కారం" అని తెలిపారు.ఈ బ్లెండర్ ప్రస్తుతం 5,299/- ధరకు భారతదేశంలోని ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంది. సమతుల్య జీవనశైలికి దోహదపడేలా క్రాంప్టన్ తీసుకొచ్చిన ఈ నూతన ఆవిష్కరణ ఆరోగ్యమే లక్ష్యంగా తీసుకునే వినియోగదారులకు సమర్థవంతమైన పరిష్కారంగా నిలవనుంది.

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఖైరతాబాద్ నియోజకవర్గం బంజారాహిల్స్ ఎం.బి.టి నగర్‌లో ఎం.అర్.పి.ఎస 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జెండా దిమ్మెను, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి కుల అహంకారంతో తొలగిం చారని ఆరోపిస్తూ ఏం.అర్.పి.ఎస్, ఎం.ఎస్.పి నేతలు బషీర్బాగ్‌లోని ఎస్.సి, ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను సోమవారం రోజు కలిశారు.ఈ ఘటనపై తక్షణమే ఎస్.సి., ఎస్.టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సంఘ టనపై స్పందించిన కమిషన్ చైర్మన్, బంజారాహిల్స్ ఏ .సి.పి కి ఫోన్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏం.ఎస్.పి. తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజి. వెంకట్ స్వామి మాదిగ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టీ.వి నం`సింహారావు మాదిగ, జిల్లా ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.



## డాక్టర్ సి.నా.రె పురస్కారానికి డాక్టర్ ఆఫ్సర్ ఎంపిక



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రముఖ కవి,విమర్శకుడు డాక్టర్ అఫ్సర్ కు ఈ ఏడాది డాక్టర్ సి.నారాయణరెడ్డి సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేయాలని తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్ణయించింది. ఈనెల 26వ తేదీ సాయంత్రం పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగే సినారె 94వ జయంత్యుత్సవంలో పురస్కారం అందజేయనున్నట్టు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పురస్కారం కింద 25 వేల రూపాయల నగదు, జ్ఞాపిక,ప్రశంసా పత్రంతో సత్కరిస్తామన్నారు.తెలంగాణలో ని ఖమ్మం జిల్లాకు చెందిన అప్సర్ 1980 నుంచి రచనలు చేస్తున్నారు. ఇవాళ,వలస,ఊరి చివర, ఇంకోవైపు, యుద్ధం మధ్యలో నువ్వు మొదలైన కవితా సంపుటాలను,ఆధునికత- అత్యాధునికత మొదలైన విమర్శా గ్రంథాలను వెలువరించారు. అనేక ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నారు.ప్రస్తుతం అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలో దక్షిణాసియా విభాగం అధ్యాపకులుగా సేవలందిస్తున్నారు.

## నకిలీ బ్రాండ్‌లు కొని మోసపోవద్దు ..




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తమ కంపెనీ పేరిట మార్కెట్లోకి నకిలీ బ్రాండ్లు వస్తున్నందున వినియోగదారులు చూసి కొనాలని పవర్ టెక్స్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ మనోజ్ గుప్తా వెల్లడించారు. ఈ మేరకు సోమవారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో కంపెనీ ఉద్యోగులు శ్రీకాంత్ ఓజ, శివకుమార్ లతో కలిసి ఆయన మాట్లాడారు. తమ కంపెనీకి చెందిన ఐరన్ కటింగ్ వీల్స్, వుడ్ కటింగ్ వీల్స్ లను పోలిన నకిలీ బ్రాండ్లు ఇటీవల మార్కెట్లో తాము కనుగొన్నట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలలో వివిధ పేరొందిన షాపులలో తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. విజయవాడలోని విజయశ్రీ టూల్స్ తమ పేరిట నకిలీ బ్రాండ్లు అమ్ముతుండగా పోలీసుల సహాయంతో దాదాపు రూ. 30 లక్షల మెటీరియల్ పట్టుకున్నట్లుగా పేర్కొన్నారు. తెలంగాణలో సైతం రానున్న రోజుల్లో విస్తృతంగా రైడ్స్ జరుపుతామని తెలిపారు. వినియోగదారులు ఎవరికైనా అనుమానం ఉంటే క్యూఆర్ కోడ్, స్క్రాచ్ లను చెక్ చేసి తీసుకోవాలని చెప్పారు. అనుమానం ఉంటే 91 00 115008 నెంబర్ కు ఫోన్ చేసి తమ కస్టమర్ కేర్ ను సంప్రదించవచ్చునని స్పష్టం చేశారు.

## కొడుకుల వేధింపుల నుంచి కాపాడండి



హిమాయత్‌నగర్ , మేజర్ న్యూస్ : కన్న కొడుకుల వేధింపుల నుంచి తనను కాపాడాలని, వారి నుంచి తనకు ప్రాణహాని ఉన్నందున అధికారులు రక్షణ కల్పించాలని వృద్ధురాలు పోలీసులను వేడుకుంది. సోమవారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్కాజ్ గిరికి చెందిన భద్రమ్మ(67) తన గోడును వెళ్లబోసుకుంది. తన భర్త కష్టపడి సంపాదించిన ఆస్తిని తన కొడుకులు అనిల్, వినయ్ లు అక్రమంగా ఆక్రమించుకొని తనను రోడ్డుపాలు చేశారని కన్నీరు పెట్టుకుంది. తన కూతురు చేరదీయకపోతే అడుక్కొని బ్రతకాల్సిన పరిస్థితి వచ్చేదని ఆవేదన వ్యక్తం చేసింది. రూ.3 కోట్ల విలువ చేసే ఆస్తిని కాజేయలని నకిలీ పత్రాలను సృష్టించారని భద్రమ్మ తెలిపింది. దీనిపై మల్కాజ్ గిరి పోలీస్ స్టేషన్ లో తన కొడుకులపై ఫోర్జరీ కేసు నమోదు చేసినప్పటికీ ఇంతవరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించింది. తనను ఎలాగైనా అంతమొంధించి ఆస్తిని కాజేయలని చూస్తున్నారని వాపోయింది. తన కొడుకులు అనిల్, వినయ్ లపై చర్యలు తీసుకొని తనకు రక్షణ కల్పించాలని భద్రమ్మ పోలీసులను వేడుకుంది.

# ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి

### జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోన్ లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తో పాటు శేరిలింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్ గూడా , పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 19 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 4, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 7, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 3 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 5 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యత గా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణిలో వినతులు స్వీకరించారు.

# మూడు డిటెక్షన్ ప్రాపర్టీ కేసుల్లో ముగ్గురి అరెస్టు

### -రూ.9,20,000ల విలువైన వస్తువులు స్వాధీనం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు ప్రాపర్టీ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి,వారివద్దనుంచి రూ.9,20,000ల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి....టోలిచౌకీలోని బృందావన్ కాలనీకి చెందిన జి. మస్తాన్‌రావు అనే ఆటో డ్రైవర్ తన ఇంటిముందు పార్క్ చేసిన ఆటో చోరీకి గురిఅయినట్లు టోలిచౌకీ పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు. పోలీసులు నిర్వహించిన విచారణలో పార్సిగుట్టకు చెందిన హమీద్‌ఖాన్ (10),అనే యువకుడు జల్సాలకు అలవాటుపడి, ఆటోను చోరీచేసినట్లు,గత మూడేళ్ళక్రితమే ఇతన్ని జువైనల్ రిహబిలిటేషన్‌కు పంపిన ప్పటికి, అతనిప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాలేకపోవడంతో, తిరిగి చోరీలకు పాల్పడడంతో, తమ పోలీసులు అతనిమీద నిఘా ఉంచి, ఏట్టకేలకు అతన్ని అరెస్టు చేసి,అతనివద్దనుంచి రూ. 2,70,000ల విలువగల ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. మరో కేసులో....టోలిచౌకి అక్బర్‌పురాకు చెందిన సయిదా జుఫిషాన్ నాసిర్ ,తన ఇంట్లోని అల్మారానుంచి బంగారు అభరణాలను చోరీకి గురిఅయినట్లు ఈనెల 13వ తేదిన టోలిచౌకి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న తమ పోలీసులు సి.సి.కెమెరాల ఫుటేజీలను ఆధారంగా కేసును ధర్యాప్తు చేయగా,హకీంపేట్‌లోని అంబేద్కర్‌నగర్ కమ్యూనిటీహాల్ ప్రాంతలో నివసిస్తున్న దీపిక (26) దురవ్యసనాలకు బానిసై, బాధితురాలి ఇంట్లో గతంలో మెయిడ్ సర్వెంట్‌గా పనిచేస్తుండేది, చాకచక్యంగా బీరువాలోనున్న ఐదు తులాల బంగారు అభరణాలను చొరికి పాల్పడిన నిందితురాలిని అరెస్టుచేసి,ఆమెనుంచి ఐదు తులాల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసును టోలిచౌకి డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ పర్యవేక్షణలో టోలిచౌకి ఇన్‌స్పెక్టర్ ఎల్. రమేష్ నాయక్ ఆధ్వర్యంలో డి.ఐ. జి. బాల్‌రాజ్,ఎస్.ఐ. జి. రాఘువేంద్రతోపాటు క్రైమ్ టీమ్ పోలీసులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న హర్షిని చుండి కూచిపూడి రంగ ప్రవేశం





రవీంద్ర భారతి మేజర్ న్యూస్ 14 : నటరాజ నాట్యాంజలి కూచిపూడి డాన్స్ అకాడమీ (అట్లాంటా ) యూఎస్ఏ ఆధ్వర్యంలో ప్రముఖ నాట్య గురువు నీలిమ గడ్డమనుగు, తల్లిదండ్రులైన కళ్యాణి, వెంకట్ చుండి పర్యవేక్షణలో హర్షిని చుండి కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన కుటుంబ సభ్యులు, అతిథుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హర్షిని చుండి నాట్య ప్రదర్శన చూసి ఆశీర్వదించి మాట్లాడారు. విదేశాల్లో పుట్టి పెరిగిన హర్షిని చుండి తెలుగువారి సంప్రదాయ నృత్య కళ కూచిపూడి లో గురు నీలిమ గడ్డ మనుగు శిష్యరికంలో ఓనమాలు అభ్యసించి కూచిపూడి ఆరంగేట్రం చేయడం సంతోషదాయకమన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల మక్కువ కలిగి ఉందన్నారు. యూఎస్ఏ లో నటరాజ నాట్యాంజలి కూచిపూడి డాన్స్ అకాడమీ స్థాపించి 23 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నాడు. గురు నీలిమ భారతదేశమంతటా 1000కి పైగా ప్రదర్శనలు ఇచ్చారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు ఇవ్వాలని ఆకాంక్షించారు. హర్షిని చుండిముందుగా గణేశ కౌత్వంతో ప్రదర్శనను ప్రారంభించి భామ కలాపం, శివ శివ భవ భవ, కృష్ణ శబ్దం, సరస్వతీ స్తుతి,అన్నమాచార్య కీర్తన, తిల్లానా, మంగళంతో నర్తకి ప్రదర్శనను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. నట్టు వాంగం: నీలిమ గడ్డ మనుగు,ఓకల్ : మృదురవలి,మంతా శ్రీనివాస్మృదంగం: చంద్రకాంత్వా యిలిన్ : లక్ష్మీ నరసింహమూర్తిఫ్లూట్ : ఉమా వెంకటేశ్వర్లు ఎఫెక్ట్స్ : శ్రీధరాచర్య వీణ : సుధాకర్ తదితరులు వాయిద్య సహకారాన్ని ఆనందించారు.

# జిహెచ్ఎంసి హెల్త్ కిట్స్ పంపిణీ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పారిశుద్ధ్యం తో పాటు కార్మికుల ఆరోగ్యము కూడా భద్రంగా ఉండాలని కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ అన్నారు. సోమవారం జిహెచ్ఎంసి అందజేసిన ఆరోగ్య భద్రత కిట్లను డిప్యూటీ కమిషనర్ మారుతి కిరణ్, ఏ ఏం హెచ్ ఓ డాక్టర్ హేమలత లతో కలిసి ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఏ సతీష్, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మహేష్, ప్రియ రాజ్, రమేష్, పూర్ణచందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారం సార్కిల్ 25 పరిధిలో ప్రజావాణి




గాజులరామారం మేజర్ న్యూస్ కుత్బులపూర్ గాజులరామారం సార్కిల్ 25 పరిధిలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెఎంసి మొత్తం 14 వినతిపత్రంలు తీసుకోగా, టౌన్ ప్లానింగ్ విభాగం 9, ఇంజనీరింగ్ విభాగం 5, గాజులరామారం సర్కిల్ 26లో మొత్తం 2, దరఖాస్తులు స్వీకరించారు. ఇంజనీరింగ్ 2 ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాటానికి కృషి చేస్తామని అధికారులు ఓ ప్రకటనలో తెలియజేసారు.

# బదిలీలతో కూడిన పదోన్నతులు చేపట్టాలి

### ఎస్‌టియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పుట్టపాక ప్రవీణ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఉపాధ్యాయ ఉద్యోగులకు బదిలీలతో కూడిన పదోన్నతులు చేపట్టాలని ఎస్.టి.యు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పుట్టపాక ప్రవీణ్‌కుమార్ అన్నారు. హయత్‌నగర్ మండలంలో సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో భాగంగా వనస్థలిపురం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్ నుంచి హెచ్‌యంలకు ఎస్.జి.టి నుంచి స్కూల్ అసిస్టెంట్లకు బదిలీలతో కూడిన పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలు చేయకుండా పదోన్నతులు కల్పిస్తే సీనియర్ ఉపాధ్యాయులు నష్ట పోతారని తెలిపారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. 2008 డిఎస్సీ నుండి ఇటీవల నియమితులైన ఉపాధ్యాయులకు ఆరు నెలలుగా వేతనాలు లేనందున వెంటనే చెల్లించాలని కోరారు. కేజీబివి సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉపాధ్యాయులను, ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వెంటనే వర్తింప చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సుధాకర్, నాయకులు భాస్కర్, శ్రీనివాస్‌గౌడ్, రామలక్ష్మయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# జిహెచ్ఎంసి పిఆర్ఓగా దశరథం బాధ్యతలు స్వీకరణ



హైదరాబాద్ మేజర్ న్యూస్( సిటీ ప్రతినిధి ):జిహెచ్ఎంసి పిఆర్వో గా మామిండ్ల దశరథం సోమవారం బాధ్యత స్వీకరించారు. అంతకుముందు ఆయన జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణణ్ ను, సిపిఆర్ఓ మహమ్మద్ ముర్తుజాతో మర్యాదపూర్వకంగా కలిశారు.సమాచార,పౌర సంబంధాల శాఖ హెడ్ ఆఫీస్ లో అసిస్టెంట్ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మామిండ్ల దశరథం ను ఇటీవలే జిహెచ్ఎంసి పిఆర్ఓ గా డిప్యూటేషన్ పై నియమిస్తూ ఆ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో కామారెడ్డి, జగిత్యాల, సిరిసిల్ల, సిద్దిపేట, కరీంనగర్ జిల్లా పౌర సంబంధాల అధికారి గా, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ పిఆర్ఓ గా , గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పిఆర్ఓ గా విధులు నిర్వర్తించారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారంలో జాప్యం చేయరాదు

**● అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్ ● జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 170 అర్జీలు**

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ప్రజావాణి సందర్భంగా ప్రజల నుండి వచ్చిన విన్నపాల పరిష్కారంలో జాప్యం చేయరాదని జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్ అధికారులకు సూచించారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు వేణుగోపాల్, సత్యనారాయణ, గీతా రాధిక పంకజ, అలివేలు మంగతాయారు లు పాల్గొని నగరం నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి విన్నపాలు స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించి అక్కడిక్కడే పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా అడిషనల్ కమీషనర్ రఘు ప్రసాద్ మాట్లాడుతూ... నగర ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు విశేష కృషి చేయాలన్నారు. వ్యక్తిగత, సామాజిక సమస్యల పై ఎన్ని రోజుల్లో పరిష్కారం చేస్తారో అర్జీదారునికి లిఖిత పూర్వకంగా సమాధానం పంపించాలని అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 72 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 39, ఇంజనీరింగ్ 10, శానిటేషన్, హెల్త్ 7, ఫైనాన్స్ 4, ట్యాక్స్ సెక్షన్ 3, ఎస్టేట్, స్పోర్ట్స్ 2, విజిలెన్స్, ఎలక్ట్రికల్, ల్యాండ్ అక్విజిషన్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 4 ఫిర్యాదు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 98 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 34, శేరిలింగంపల్లి జోన్ లో

[redacted]

18, సికింద్రాబాద్ జోన్ లో 16, ఎల్బీనగర్ జోన్ లో 15, చార్మినార్ జోన్ లో 13, ఖైరతాబాద్ జోన్ లో 2 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో సిఈ రత్నాకర్, అడిషనల్ సిసిపి బి.వెంకన్న, ప్రదీప్, రంజిత్, విజిలెన్స్ అడిషనల్ ఎస్ పి సుదర్శన్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, చీఫ్ పిఆర్ఓ మహమ్మద్ ముర్తుజా, జాయింట్ కమీషనర్ స్పోర్ట్స్ వాణి దేవి, అడ్వర్టైజ్మెంట్ అధికారి దుర్గన భాను, జాయింట్ కమీషనర్ ఎస్టేట్ యాదయ్య, చీఫ్ హార్టికల్చర్ అధికారి సునంద, విద్యుత్ ఈ ఈ మమత, యుసిడి పిడి దేవేందర్ రెడ్డి, డిప్యూటీ సి ఈ పనస రెడ్డి, మోహన్ రెడ్డి, హౌసింగ్ డిప్యూటీ ఈ ఈ రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ఎంవిఐల కీలక పాత్ర

**-ఎస్కి డైరెక్టర్ డా జీ రామేశ్వర్ రావు**



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యొక్క బాధ్యతలు చాలా ముఖ్యమైనవిగా ఉంటాయని ఎందుకంటే వీరు రోడ్డు భద్రత, వాహనాల ప్రమాణాలు, మరియు ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తారని అంటూ వాహన తనిఖీ , వాహనాలు రోడ్డుపై నడవడానికి అనుమతించే ముందు వాటి మెకానికల్ స్థితిని పరిశీలించడం తదితర కీలకమైన బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుందని గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డా . జీ రామేశ్వర్ రావు అన్నారు.రవాణా శాఖలో కొత్తగా నియమితులైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల కోసం నిర్వహించే 14 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని డా . జీ రామేశ్వర్ రావు సోమవారం 14-07-2025 న కాలేజీలోని కన్వెన్షన్ సెంటర్లో ప్రారంభించారు . ఈ శిక్షణ కార్యక్రమంలో రవాణా వ్యవస్థలోని ప్రధాన విభాగాలైన రోడ్డు భద్రత, వాహన తనిఖీలు, మోటార్ వాహన అమలు నిబంధనలు, డ్రైవింగ్ టెస్టుల నిర్వహణ , వాహనాల నమోదు తనిఖీలు , కొత్త వాహనాల నమోదు ప్రక్రియను పరిశీలించడం, వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జారీ, పర్యావరణ పరిరక్షణ , వాహనాల రికార్డుల నిర్వహణ తదితరమైన బాధ్యతలను నెరవేర్చాల్సిన అవసరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లకు ఉంటుందని రామేశ్వర్ రావు అన్నారు ఈ సందర్భంగా హాజరైన మేడ్చల్ జిల్లా రవాణా అధికారి ఎం . రఘునందన్ గౌడ్ మాట్లాడుతూ, రవాణా చట్టాలకు వ్యతిరేకంగా ఉన్న వాహనాలను తనిఖీ చేయడం, వాహనదారులకు జరిమానాలు విధించడం లేదా కేసులు నమోదు చేయడం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యొక్క ప్రధాన బాధ్యతలని అన్నారు. కొత్తగా నియమితులైన మోటార్ వెహికల్ అధికారులు (మోటార్ వెహికల్ చట్టం , 1988 ) పై అవగాహనా పెంచుకోవాలని అన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ . ఐ . టి మెకానికల్ హెడ్ డా . జీ సంతోష్ కుమార్ మాట్లాడుతూ , రోజు రోజుకు విస్తరిస్తున్న వాహన రద్దీ మరియు ప్రమాదాలను నివారించడానికి రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేయడంతో పాటుగా పౌరులకు రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించాలని పాఠశాలలు , కళాశాలల్లో వాహనాలను కూడా తనిఖీ చేయాలనీ అన్నారు .సివిల్ ట్రాన్స్పోర్టేషన్ ఇంజనీరింగ్ హెడ్ డా ఆర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ , ఎస్కి ద్వారా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ కి ఇచ్చే 14 రోజుల శిక్షణ కార్య క్రమంలో ప్రతిభావంతులైన సీనియర్ రవాణా , పోలీస్ ఫ్యాకల్టీతో శిక్షణ అందిస్తామన్నారు . సమావేశంలో పలువురు ఎస్కి అధికారులతో పాటుగా కార్యక్రమ సమన్వయకర్తలుగా , సి హెచ్ తిలక్ , సునీత తది తరులు పాల్గొన్నారు .

## నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన సి. సతీష్ కుమార్కు అభినందనల వెల్లువ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సి. సతీష్ కుమార్ కు అభినందనలు వెల్లువెత్తాయి. సోమవారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా పదివి భాద్యతలు చేపట్టిన సి.సతీష్ కుమార్ ని



నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ పెద్దిరెడ్డి సుజాత, బాలాజీ నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, అభిషేక్ రెడ్డి, చంద్రగిరి జ్యోతి సతీష్, నాయకులు కుమార్ రెడ్డి, దూసకంటి వెంకటేష్ లు కలిసి పూల మొక్కను అందించి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# సీవీ రెడ్డి ఇనిస్టిట్యూట్ ప్రారంభం

**మేనేజింగ్ డైరెక్టర్ గోవింద రావు నేతృత్వంలో నిర్వహణ**



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ : సీవీ రెడ్డి ఇన్స్ ట్యూట్ ఆఫ్ పోలీస్ అనే కోచింగ్ టిపిసిసి సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ దిల్షుక్ నగర్ లో మేనేజింగ్ డైరెక్టర్ గోవింద రావు నేతృత్వంలో ప్రారంభం జరిగింది. ఈ సందర్భంగా, ఇనిస్ట్యూట్ నిర్వాహకులు మాట్లాడుతూ, గ్రూప్స్ తో సహా, పోలీస్ పోలీస్ ఉద్యోగాలకు ఆసక్తి చూపే విద్యార్థిని, విద్యార్థు లకు, దిల్షుక్ నగర్ ప్రాంతంలో ఇన్స్టిట్యూట్ ప్రారంభించడం ఎంతో సంతోష ంగా ఉంది ఆసక్తిగల విద్యార్థులు ఈ కోచింగ్ సెంటర్ ద్వారా ఉన్నత ఉద్యోగా లు సాధించుటకై సరైన ఇన్సట్యూట్ అన్నారు. అందరికీ అందుబాటులో అందు బాటులో శిక్షణ ఇచ్చి ఉన్నతంగా నిలపడమే ఈ ఇనిస్ట్యూట్ లక్ష్యం అన్నారు. ఈ సందర్బంగా దేప భాస్కర్ రెడ్డి యాజమాన్యం ను అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీసీపీ ఎల్. బి నగర్, కోటేశ్వర రావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్లు వెంకట్ చోళ, మహేశ్వర్ రెడ్డి,సాయి రెడ్డి, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జూలై 20న వనస్థలిపురం ఫేజ్ -2 హుడా కాలనీ లో బోనాల ఉత్సవం**

**ఉత్సవాలను విజయవంతం చేద్దాం - అమ్మవారి ఆశీస్సులు పొందుదాం**

**కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు జి. ఆనంద్‌రాజ్, కె. సతీష్‌కుమార్**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల ఉత్సవాలలో భాగంగా ఈనెల 20వ తేదీన వనస్థలిపురం ఫేజ్ - 2 హుడా కాలనీలో బోనాల జాతర కార్యక్రమం నిర్వహించనున్నట్లు కాలనీ అధ్యక్షులు జి. ఆనంద్‌రాజ్, కార్యదర్శి కె. సతీష్‌కుమార్, శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం అధ్యక్షులు యం. శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి యం. సత్యనారాయణలు ఒక ప్రకటనలో తెలిపారు. బోనాల ఉత్సవంలో భాగంగా సాయంత్రం 6 గంటలకు పలహారపు బండి, తొట్టెల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని కాలనీల వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్బంగా వారు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్ లోని రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్-2, దేవేందర్ నగర్, బతుకమ్మ బండ కాలనీలలో కూన శ్రీశైలం గౌడ్ అధికారిక కలిసి పర్యటించారు. కాలనీ వాసుల విన్నపం మేరకు ఇబ్బందికరంగా ఉన్న రోడ్ల సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సంబంధిత అధికారులతో మాట్లాడి రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్-2 రోడ్ నెంబర్ 6,7,8,9 లో 84 లక్షలతో మరియు దేవేందర్ నగర్ లో ఎంఆర్వో ఆఫీస్ నుండి దేవేందర్ నగర్ చౌరస్తా వరకు 34 లక్షలతో, బతుకమ్మ బండ పలు బస్తిలలో 32 లక్షలతో నూతన సిసి రోడ్లను మంజూరు చెప్పించడం జరిగింది. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ నూతన సిసి రోడ్లు మంజూరైన కాలనీలలో పర్యటించి ఆయా బస్తీలను పర్యవేక్షించారు. అనంతరం కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కారించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, సాయి ప్రసాద్, మురళి, లక్ష్మయ్య, పుల్లమ్మ, జహంగీర్, మహేష్, ధర్మారావు, రమేష్, శ్రీనివాస్ రావు, మల్లేశ్, లోకనాథం, సురేష్, మహేష్, జగన్నాధం, లక్ష్మణ్ రావు, రఘుపతి, రాము, సతీష్, మన్మధరావు, అప్పన్న, శివప్పా, ఎల్లారెడ్డి, గొలుసుల రమేష్, సంగయ్య, నరేందర్ రెడ్డి, యాదగిరి, ఏజాజ్, భాస్కర్, బురాన్, హనీఫా ఫాతిమా, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# 17 నుంచి ఎఐ టెక్నాలజీ భారత్ ఉత్సవాలు




సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశంలో శరవేగంగా విస్తరిస్తున్న ఎఐ టెక్నాలజీ పట్ల యువతలో అవగాహన కలిగించేందుకు హైదరాబాద్ లో ఈనెల 17 నుంచి మూడు రోజుల పాటు ఎఐ భారత్ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు సమావేశాల చైర్మన్ డాక్టర్ సివి మహేష్ కుమార్ తెలిపారు. 17వ తేదీ కేంద్రీయ హైదరాబాద్ విశ్వ విద్యాలయంలో, 18న డ్రాప్ అవుట్ స్టార్టప్ కేంద్రం గచ్చిబౌలిలో, 19న మేడ్చల్ సిఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ లో ఎఐ భారత్ మహోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన వివరించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయా వివరాలు వెల్లడించారు.ఆధునిక భారతావనికి ఎఐ టెక్నాలజీ ఒక ఆయువు పట్టు అని, భవిష్యత్ లో ఎఐ టెక్నాలజీ అన్ని రంగాలకు వ్యాపిస్తుందని డాక్టర్ సివి మహేష్ కుమార్ తెలిపారు. ఈ మూడు రోజుల సదస్సులో ప్రముఖులు చాలా మంది పాల్గొని ఎఐ అద్భుతాల గురించి వివరిస్తారని ఆయన చెప్పారు. డిఆర్డివో పూర్వ చైర్మన్ డా. జి. సతీష్ రెడ్డి, సిబిఐ పూర్వ జాయింట్ డైరెక్టర్ జె.డి.లక్ష్మీనారాయణ, ఫ్యూచురా ఎండి డెరిక్ జోన్, భారత మహిళా టీమ్ క్రికెటర్ అనుషా రెడ్డి పాల్గొననున్నారు. త్వరలో కర్నూలు, తిరుపతి, విశాఖపట్నం లలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తామని, దుబాయ్ లో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తామని డాక్టర్ సివి మహేష్ కుమార్ వివరించారు. పెంటాగ్రామ్ చైర్మన్ శాస్త్రవేత్త డా ఇ.జి.రాజన్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఎఐ టెక్నాలజీ ఏవిధంగా ఉపయుక్తం కానున్నదో అవగాహన కలిగించడమే లక్ష్యంగా ఈ సమావేశాలు జరుగుతాయని చెప్పారు. వైస్ చైర్ పర్సన్ శిరీష ఇంటూరు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయకేతనంగా ఐ స్టాండ్ ఫర్ వారియర్స్ సంస్థతో కలసి ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 12 గంటలకు జోష్ పేరిట ప్రతిఒక్కరు వారి వారి స్థానాల్లో లేచి నిలబడి జాతీయ గీతం ఆలపించాలనే లక్ష్యంతో ఈ ఎఐ సమావేశాల్లో యువతను జాగృతం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎఐ భారత్ ఉత్సవాల లోగోను, జోష్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఎఐ భారత్ ఉత్సవ్ లో ఉచితంగా పాల్గొనవచ్చని, అయితే ముందుగా %ుఎఎ.స్త్రుఘుఅ.ఎఅఓ% వెబ్ సైట్ లో పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో శాస్త్రవేత్త డాక్టర్ ఇ.జి. రాజన్, టాగిల్ నౌ సిఇవో రఘు బొడ్డు, సీఎంఆర్ గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూట్స్ వైస్ చైర్మన్ అభినవ్ చామకూర, కనుప్రియ, ఎ. ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా మహిళల ఆధ్వర్యంలో

# ఆషాఢ మాస గోరింటాకు పేరంటం

- అత్యంత మాసక్తికరంగా కొనసాగిన ఆనందం కార్యక్రమం
- ప్రధాన ఆకర్షణ గా నిలిచిన రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి



కూకట్ పల్లి మేజర్ న్యూస్: ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు సంబరం అత్యంత వైభవముగా జరుపుకున్నారు. రంగారెడ్డి జిల్లా అర్బన్ పరిధిలోని మహిళలందరూ పాల్గొనేలా ఈవేళకు ప్రత్యేక ఆహ్వానం పలకడంతో మహిళలు ముత్తైదువలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో జరిగిన ఈ గోరింటాకు సంబరంలో రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గోరింటాకు సంబరం పర్వదినాన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద భరిత సదస్సు పేరంటం కార్యక్రమాలు అకట్టుకున్నాయి.





# సామూహిక శక్తి బివి పట్టాభిరామ్

## బివి పట్టాభిరామ్ సంస్మరణ సభలో డాక్టర్ కేవీ రమణచారి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 14: ప్రముఖ సైకాలజిస్ట్ ,మెజీషియన్ డా. బివి పట్టాభిరామ్ వ్యక్తి కాదని సామూహిక శక్తి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు డా. కె వి రమణాచారి పేర్కొన్నారు. మ్యాజిక్, మిమిక్రీ, మైమ్ కళాకారులు పట్టాభి రామ్ జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో మిమిక్రీ ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, యువ తెలంగాణ మెజీషియన్స్ అసోసియేషన్, హైదరాబాద్ మెజీషియన్స్ , తెలుగు మెజీషియన్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెవి రమణాచారి పాల్గొని బీవీ పట్టాభిరామ్ చిత్రపటానికి పూలమాల వేసి మౌనం పాటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైకాలజీ రంగాన్ని ఉన్నత స్థాయికి విస్తరింప జేయటంతో పాటు మ్యాజిక్, మిమిక్రీ, మైమ్ రంగాలను అనుసంధానం చేయడానికి డా. నేరెళ్ళ వేణుమాధవ్, డా. బి వి పట్టాభిరామ్ సంయుక్తంగా తోడ్పాటును అందించారని పేర్కొన్నారు. పట్టాభిరామ్ తనయుడు భావరాజు ప్రశాంత్ మాట్లాడుతూ.. తన తండ్రి ఆశయాన్ని ఆయన శిష్యుల సహకారంతో కొనసాగింప చేస్తామని స్పష్టం చేశారు. జివిఎన్ అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ జ్వాలా నరసింహరావు, సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు వంశీ రామరాజు, సమైక్య భారతి సత్యనారాయణ, సీనియర్ మెజీషియన్ లు చొక్కాపు వెంకట రమణ, విశ్వనాథ్ జోషి, డా.బి ఎన్ ఎస్ కుమార్, అలీ, ప్రదీప్ రంగ్రేజ్, రామడుగు వసంత్,శ్రీరంగం ప్రవీణ్, మిమిక్రీ అసోసియేషన్ అధ్యక్షులు జి వి ఎన్ రాజు, ప్రముఖ కళాకారులు, నటులు లోహిత్, మల్లం రమేష్, గజల్ వినోద్, రఘుబాబు, మైమ్ మధు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు రవి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలు సోమ వారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డిలు పాల్గొని మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ మల్లు రవి ప్రజా జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నా అని నర్సారెడ్డి భూపతి రెడ్డిలు తెలిపారు.

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి జన్మదిన వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి జన్మదిన వేడుకలు సోమవారం పార్టీ శ్రేణులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని మల్లు రవిని సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లు రవి రాజకీయరంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని, ప్రజాసేవలో ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు. ఈ వేడుకలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ సర్పంచ్ కావలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కందా చాప్టర్ వైస్ చైర్మన్ ఆపరేషన్స్‌గా సరాబు ఉదయ్ భాస్కర్ గుప్త ఎన్నిక




చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీ గౌలి పురాకు చెందిన సరాబు ఉదయ్ భాస్కర్ గుప్త ఆదివారం సాయంత్రం జరిగిన గ్లోబల్ వైశ్య బిజినెస్ లెజెండ్స్ 3 వ వార్షికోత్సవ కార్యక్రమంలో స్కందా చాప్టర్ వైస్ చైర్మన్ ఆపరేషన్స్ గా ఎన్నికైన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ చాప్టర్ చైర్మన్ గా శ్రీకాంత్ శేరి కోశాధికారి గా హరీష్ కాంకటాల ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు. ఈ సమావేశం లో సంస్థ నిర్వాహకులు మంచి రాజశేఖర్, కచం రాము, కూనా అరుణ్ తేజ గార్లు శాలువా తో జ్ఞాపిక తో ఉదయ్ భాస్కర్ సరాబు ని సన్మానించారు

## శ్రీ చైతన్య హైదరాబాద్ జోన్ హైస్కూల్ అకాడమిక్ టీమ్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఎస్ రావుకు ఘన నివాళి




హైదరాబాద్, మేజర్న్యూస్: అబ్దుల్లాపూర్‌మెట్ శ్రీ చైతన్య స్కూల్స్ ఆధ్వర్యంలో దైవ సమానులు, విద్యా కుసుమము, విద్యా దాత, విజ్ఞాన భగీరథ, మనందరికీ ఆరాధ్య దైవము డాక్టర్ బి.ఎస్ రావు రెండవ వర్ధంతి పురస్కరించుకొ సోమవారం అబ్దుల్లాపూర్ మెట్‌లోని గుడ్ షెఫోర్డ్ అనాధ ఆశ్రయం నందు ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు మా హై స్కూల్ అకాడమిక్ టీం తరపున డాక్టర్ బి ఎస్ రావు స్మరించుకుంటూ పిల్లలకి కడుపునిండా భోజనం పెట్టారు. ఈసందర్భంగా శ్రీ చైతన్య హైదరాబాద్ జోన్ హై స్కూల్ కోఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ విజ్ఞాన సౌధం వైపు ఎందరినో నడిపించి అక్షరాదారుల్లో అనంత భావాలని చూపించి ఎందరో డాక్టర్స్‌ని, ఇంజనీర్స్, తయారు చేసి తెలుగువాడి కీర్తిని విశ్వమంతా వ్యాపింపజేసి భావి తరాలను సృష్టించేలా చేసిన విద్య కుసుమనికి ఘన నివాళులు అర్పించారు కార్యక్రం లో డీన్స్ శ్రీకాంత్, మల్లికార్జున్ , హేమంత్, సత్యనారాయణ, దీపక్, వెంకటయ్య ప్రవీణ్, భాపూజీ, లక్ష్మీనారాయణ, మరియు సి బ్యాచ్ ఇంచార్జి లు, శివ, నయీమ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీ చైతన్య స్కూల్స్ ఛైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య, హైదరాబాద్ జోన్ ఏ జి మ్ ఖాసీం అలీ, డాక్టర్ బి ఎస్ రావుకు అశ్రునివాళి అర్పించారు.